నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 30, ఏప్రిల్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## ఈవీఎంలపై అవగాహన ఉండాలి

-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా



5 లో..

# అవినీతి కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

- దేశాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపిని గెలిపించాలి
- సుపరిపాలన చేస్తున్న నరేంద్రమోడిని 3వ దఫా ప్రధానిగా చూడాలి
- మెడికల్, ఎలక్ట్రానిక్స్ సంస్థలు ఎంతగానో అభివృద్ది చెందాయి
- ఖమ్మం, మహాబూబాబాద్‌లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి
- బిజెపి జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** - భారతదేశాన్ని 60 యేళ్ళ పాటు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలు పెద్దఎత్తున జరిగాయని అలాంటి కుంభకుణాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని బిజెపి జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా పిలుపునిచ్చారు.





2 లో..

## మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ





3 లో..

## జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా



2 లో..

## ఒక అవకాశం ఇవ్వండి సేవ చేస్తా

-సమావేశంలో మండల అధ్యక్షుడి కి అవమానమా..?
-నిరుత్సాహంలో కార్యకర్తలు..



2 లో..

## బిజెపికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు

-రఘురామ్ రెడ్డి గెలుపు ఖాయం
-కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు శ్రమించాలి
-బూత్ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



2 లో..

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** - మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు కుంట్ర చేస్తున్న బిజెపికి తెలంగాణలోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ స్థానంలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ మీటింగ్ హాల్లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ బూత్ కమిటీ సభ్యులు, భాద్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.

# అవినీతి కాంగ్రెస్ పార్టీని ఓడించాలి









సోమవారం స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన జన జాతర సభలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పాటైన ఇండియా కుటమిలోని పార్టీల్లో అసమ్మతులు నెలకొన్నాయని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం అబద్ధపు అసత్య ప్రచారాలు చేస్తుందని ఆరోపించారు. ఇండియా కూటమిలోని మమతాబెనర్జి, అఖిలేష్ యాదవ్ పార్టీలతో పాటు మరికొన్ని పార్టీలు అసంతృప్తితో ఉన్నాయని ఆ ఇండియా కుటమి పటిష్టంగా ఉన్న బిజెపి ఆధ్వర్యంలో గల ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేదని వ్యాఖ్యనించారు. కేంద్రంలో పదేళ్ళపాటు బిజెపి నేతృత్వంలో ప్రదానమంత్రి నరేంద్రమోడి సుపరిపాలన చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ అవినీతిరహిత పాలనను కొనసాగించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపి పాలనవైపు ఎదురుచూస్తున్నారని 3వ దఫా కూడా జరుగుతున్న ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఎన్‌డిఎ కూటమి 400 పార్లమెంట్ సీట్లు కైవసం చేసుకోవడంతో పాటు నరేంద్రమోడిని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలకు గాను 14 పార్లమెంట్ స్తానాలను కైవసం చేసుకోవడం తధ్యమన్నారు. పదేళ్ళపాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒక తాను గుడ్డలో ముక్కలేనని ఆయా రెండు పార్టీల ప్రభుత్వాలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, ఈబిసి వర్గాలకు చెందిన ప్రజలను మాయ మాటలతో మబ్యపెడుతూ మోసం చేస్తున్నాయన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోలేకపోయనని అలాగే శ్రీ వేంకటేశ్వరస్వామిని నిత్యం కొలుస్తూ పూజలు చేస్తుంటానన్నారు. ఈ ఏడాది జనవరి-22 న అయోధ్యలో శ్రీరామ్‌లల్లా ఆలయాన్ని నిర్మించడం జరిగిందని అది నరేంద్రమోడి వంటి శక్తివంతమైన ప్రదానమంత్రి ఉండటం వల్లనే సాద్యమైందన్నారు. బిజెపి మరోసారి అదికారంలోకి వస్తే ముస్లీంలకు కొనసాగుతున్న రిజర్వేషన్లు రద్దు చేయడం జరుగుతుందని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమిలోని నేతలు అసత్య ప్రచారాలు కొనసాగించడం వారి భావదారిద్ర్యానికి నిదర్శనమని ఆరోపించారు. జమ్ము-కాశ్మీర్‌లో గత 70 యేళ్ళుగా 370 ఆర్టికల్ అమలులో ఉండటం వలన రెండు రాజ్యాధికారాలు, రెండు జెండాలు కలిగిన పార్టీలు యేదేచ్ఛగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయన్నారు. నరేంద్రమోడి నేతృత్వంలో 370 ఆర్టికల్‌ను రద్దు చేయడంతో జమ్మూ-కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. అలాగే త్రిబుల్ థలాక్ చట్టాన్ని కూడా రద్దు చేయడంతో ముస్లీం మహిళల్లో మనోధైర్యం పెరిగిందన్నారు. బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా ఉన్న గిరిజనుల అబివృద్ధికి ఎంతగానో కృషి చేయడం జరిగిందన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా బలపడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా దేశం ఆర్థికంగా బలపడటంతో 13వ స్థానంలో నుండి 5వ స్థానానికి చేరుకుందన్నారు. పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో 25 కోట్ల మంది ప్రజలకు మేలు జరిగిందన్నారు. కేంద్రం ప్రకటించిన ఆర్థిక పరిస్తితుల కారణంగా గతంలో ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న మందులతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రస్తుతం భారతదేశంలోనే ఉత్పత్తి చేస్తూ ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదగడం జరిగిందన్నారు. రాబోయే ఐదేళ్ళ కాలంలో ప్రతి ఇంటికి పైప్‌లైన్ల ద్వారా గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పేదలు, యువత, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం వలన ఆర్థికంగా లాభపడ్డారన్నారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు మాట్లాడుతూ ఢిల్లీలో తల్లి, కొడుకు, బిడ్డ పార్టీ చక్రం తీప్పుతుండగా ఖమ్మం జిల్లాలో కుటుంబపాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. బలంగా ఉన్న ముగ్గురు నేతలు ఎవరికి వారు తమ బంధువులకు పార్లమెంట్ స్తానాన్ని కైవసం చేసుకునేందుకు పడరాని పాట్లు పడ్డారని చివరకు ఒక మంత్రికి బందువుగా ఉన్న వ్యక్తికి పార్టీ టిక్కెటు సాదించుకున్నారని ఎద్దేవా చేశారు. తనను ఖమ్మం పార్లమెంట్‌లో గెలిపిస్తే ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అబివృద్ధి చేసేందుకు 3వ సారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టనున్న నరేంద్రమోడి వద్దకు వెళ్లి సాధిస్తానన్నారు. ఈ సభకు బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి.రంగాకిరణ్ అధ్యక్షత వహించగా కామరెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు గల్ల సత్యనారాయణ, పార్టి అధికార ప్రతినిధి ప్రేమేందర్‌రెడ్డి, మహిళనాయకురాలు శారద, రామలింగేశ్వరరావు, మహబూబాబాద్ అభ్యర్థి సీతారాంనాయక్, జివికె.మనోహర్, నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి సేవ చేస్తా - రఘురామరెడ్డి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలు ఒక అవకాశం ఇస్తే సేవ చేస్తానని రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రఘురామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, ఆగస్టు 15న రైతు రుణమాఫీ చేస్తామని, అందరి సమన్వయంతో ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి కి అశ్వారావు పేట నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ వచ్చేలా పనిచేయాలన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా ఉంటున్నామని ప్రజలు ఒక అవకాశం ఇచ్చి పార్లమెంట్ మెంబర్గా గా గెలిపిస్తే సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, మువ్వ విజయ్ బాబు,, స్వర్ణ కుమారి, , మండల నాయకులు, మహిళ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**-మండల అధ్యక్షులు కి అవమానమా-?..**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ప్రారంభంలో గ్రామాల నుండి నాయకులను స్టేజి మీదకు ఆహ్వానిస్తున్న క్రమంలో అన్నపురెడ్డిపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దోసపాటి రాంబాబుని పిలుస్తున్న క్రమంలో ఒక్క కాంగ్రెస్ నాయకుడు లేచి దోసపాటి రాంబాబు గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పనిచేశారని సాక్షాత్ ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ, పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ముందే అవమానించడంతో మండల అధ్యక్షులు ఏమి చేయాలో తెలియక మౌనంగా ఉన్నారు. అక్కడున్న కార్యకర్తలు అసలు ముందు ఏం జరుగుతుందో అని అవాకయ్యారు. ఇది గమనించిన రాంబాబు సమావేశం మధ్యలోనే స్టేజి ఎక్కకుండా వెళ్లిపోయారు. సమావేశం ముగింపులో మరల మండల అధ్యక్షులు దోసపాటి రాంబాబు ప్రస్తావన తీసుకురావడంతో స్టేజి మీద ఉన్న కాంగ్రెస్ నాయకుడికి మండల అధ్యక్షులు కి వాగ్వాదం జరిగినది. ఇది గమనించిన ముఖ్య అతిథులు సద్ది చెప్పే ప్రయత్నం చేశారు. సమావేశంలో మండల అధ్యక్షులు కి స్టేజి మీద గౌరవం ఇవ్వకపోవడంతో కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. స్టేజి మీదకి ఒక వర్గానికి చెందిన నాయకులని ఆహ్వానించారని పాత కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించకపోవడంతో వారు అవమానంగా భావించి సమావేశం అనంతరం రసాభాస చేశారు.

**-మంత్రులు గైర్హాజర్- నిరుత్సాహంతో కార్యకర్తలు:-**

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి విచ్చేస్తున్నారని ప్రచారం చేయడంతో మండలంలోని కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వారి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు అందజేద్దామని ఉత్సాహంగా వచ్చిన ప్రజలకు ముఖ్య అతిథులు గైరహాజరవ్వడంతో నిరుత్సాహంగా వెనుతిరిగారు.



## బిజెపికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పొత్తును జనం ఆదరిస్తున్నారని, కాంగ్రెస్, కమ్యూనిస్టులవైపే జిల్లా ప్రజానీకం ఉన్నారని ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, అవే ఫలితాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీది ఈడీ, ఐటి, కార్పొరేట్ శక్తుల బలమని ఇండియా కూటమిది ప్రజా బలమన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, వేర్వేరుగా పోటీ చేస్తున్నప్పటికీ వారి మధ్య అంతర్గ ఒప్పందం కుదిరిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపుకోసం సిపిఐ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, బిజెపి, బిఆర్ఎస్ ఫైఫల్యాలని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుల కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేయండి

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) - భారత రాష్ట్ర సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు మంగళవారం సాయంత్రం 6 గంటలకు కొత్తగూడెంలో జరగనున్నమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగల రాజేందర్, ముస్లింమైనార్టీ జిల్లా నాయకులు మునీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మే 13 తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనుకుడిలా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే శ్రీరామ రక్షా అని, ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని వదులుకోవద్దని, వారి నాయకత్వంలోనే తెలంగాణలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్న సంగతి గుర్తు చేసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, సోషల్ మీడియా విభాగం నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# ఘనంగా తెలంగాణ జన సమితి పార్టీ ఆరవ ఆవిర్భావ దినోత్సవం



అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్)–తెలంగాణ జన సమితి పార్టీ ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట ఆఫీస్ దగ్గర తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా పండుగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేసి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమంలో సకల జనులను ఏకతాటిపై నడిపి రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు దిశగా పరిపాలన ఉండాలని గత పాలకులకు సూచించినప్పటికీ ఆనాడు ప్రొఫెసర్ కోదండరాం సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వారిని అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి నీరంకుశంగా అన్యాయంగా నిర్బంధించి జైల్లో పెట్టారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అమరవీరుల ఆశయాలను సాధించడం కోసం కోదండరాం నాయకత్వంలో 2018 ఏప్రిల్ 29 న తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భవించిందని ఆయన తెలియజేశారు. ఈ పార్టీ తెలంగాణ ప్రజల అమరవీరుల ఆకాంక్షల సాధన కోసం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ కెసిఆర్ దొర నియంతృత్వ దోపిడి విధానాలను నుండి తెలంగాణ ప్రజలను విముక్తి చేయడానికి ప్రజల మద్దతుతో పోరాడి ప్రజా ప్రభుత్వాన్ని సాధించారన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని విద్యార్థి, నిరుద్యోగ, వ్యవసాయ, రైతు కూలీల అందరికీ తెలంగాణ ఆర్థిక వనరులలో సమాన వాటా దక్కే విధంగా తెలంగాణ జన సమితి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే, ప్రొఫెసర్ జయశంకర్ ,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి పిప్పాల శ్రీనివాస్, మర్రి మధుసూదన్ రెడ్డి, విద్యార్థులు కన్ని, గణేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – అనారోగ్య కారణాలతో , ప్రమాదవశాత్తు మరణించిన పోలీసుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చెక్కులను సోమవారం అందజేసారు. దీనిలో భాగంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన ఏఎస్సై బి.కృష్ణ కుటుంబానికి చేయూత ఫండ్ రూ 1లక్ష, కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.సైదేశ్వరరావు కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా రూ 8 లక్షలు, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీదేవి కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా రూ 8లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మరణించిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగా తన అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

## మేడే పండగను ఘనంగా నిర్వహించాలి

-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ.




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – వాడ వాడలా మేడే పండగని ఘనంగా జరపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఇల్లందు బిల్డింగ్ వర్కర్స్ అడ్డా వద్ద మేడే పండగను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ 2024 మేడే ప్రాధాన్యత సంతరించుకున్నదని రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గం కార్మిక కర్షక వ్యతిరేక మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బిజెపికి ఓటు వేయకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వాదులకు ఓటు వేయాలని సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా బిజెపిని నిలువరించడానికి బలమైన శక్తి ఉన్న వారిని గెలిపించాలని అన్నారు. సిఐటియు నిర్ణయించే వారికి ఓటేసి గెలిపించడం ద్వారా కార్మిక హక్కుల్ని రక్షించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, కామ నాగరాజు, మన్యం మోహన్ రావు, మహమూద్ ,వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలకు హాజరైన మాజీ తాజా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి, ఎదలపల్లి.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాదావత్ రాంజీ సరోజా ద్వితీయ కుమారుడి వివాహ వేడుకలకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మునిసిపల్ మాజీ చైర్మన్ ఏదలపల్లి అనసూయ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పిల్లాపాపలతో చక్కగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి సతీమణి బేబీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు అంకె పాక నవీన్ కుమార్, వార రవి, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.



## మే డే ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించిన ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు



మణుగూరు,సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు పట్టణకేంద్రంలో "మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, 12 గంటల పని విధానాలు, జీతాల తగ్గింపు, నాలుగు లేబర్ కోడ్ లను నిరసిస్తూ కార్మిక వర్గం 138వ మే డే జరుపుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం కూనవరం రైల్వే గేట్ ఐఎఫ్‌టియు అనుబంధ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం అడ్డా వద్ద మేడే ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సమస్యల సుడిగుండంలో కాంట్రాక్ట్ కార్మికులు జీవనాన్ని కొనసాగిస్తుంటే వారి వెతలు గుర్తించి వేతనాలు పెంచాల్సిన మోడీ ప్రభుత్వం పని గంటల పెంచి వేతనాలు తగ్గించి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలు మార్చే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు తీవ్ర కుట్రలు చేస్తున్నారని, ప్రజల చూపు ఏమార్చేందుకు మతోన్మాదాన్ని ఆయుధంగా తీసుకొని ఐక్యంగా ఉన్న భారతీయుల నడుమ మత వైశాల్యాలు సృష్టిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులో ప్రముఖ కవుల సదస్సు సమూహ పై ఫాసిస్టు మూకల దాడిని ఆయన ఖండించారు. మేడే స్ఫూర్తితో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాల అమలు హక్కుల సాధనకై ఉద్యమించాలని, మే డే రోజున ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్, సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు కుంటా గురుమూర్తి, ఎం నాగేశ్వరరావు, ఉప్పల శివరామకృష్ణ, కే నాగేశ్వరరావు, ఐ గోపి, కే నాగరాజు, కే శ్రీనివాస్, ఎస్.కె రజబ్ అలీ, ఎం సమ్మయ్య, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్కమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని కురవ్వపల్లి గ్రామానికి చెందిన మడకం అక్కమ్మ మృతి చెందడంతో ఆమె పార్థివ మృతదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, బట్ట విజయ్ గాంధీ,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని తిర్లాపురం గ్రామంలో బిజ్జ కృష్ణ మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**






కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని ఏ ఆర్ ఓ లు, ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎఫ్ఎస్‌టి టీమ్లు, ఎస్ఎస్‌టి టీంలు, విఎస్‌టి టీంలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బందితోఎన్నికల ఏర్పాట్లు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌళిక వసతులు, దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు, త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్, టాయ్లెట్ సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృశ్య ప్రతి పోలింగ్ కేంద్రం ముందు విధిగా షామియానాలు,త్రాగునీరుఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హకు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎవరైనా అలసత్వాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు ఎన్ కోర్ యాప్‌లో ఎంట్రీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజువిధులు నిర్వహించే సిబ్బంది కి త్రాగునీరు, భోజనాల ఏర్పాట్లు అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా మాత్రమే ప్రిసైడింగ్ అధికారి పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను తరలించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముందుగా ఎన్నికల పోలింగ్ కేంద్రాలు నిర్వహించే పాఠశాలల్లో త్రాగునీరు, ఫ్యాన్లు తదితర మౌలిక సదుపాయాలను సత్వరమే పూర్తి చేసి నివేదికలను అందించాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవోలు మధు, దామోదర్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

**-సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడే ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, అరేం నరేష్ లు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ముద్రించిన మేడే పోస్టర్ను ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనేక రకాలైన ప్రభుత్వ సంస్థలు ఎల్ఐసి, ఎయిర్ పోర్టులు, ఓడరేవులు, రోడ్డు మార్గాలను ప్రైవేట్ కంపెనీలైన ఆదాని,అంబానీ తదితర కుబేరులకు అప్పనంగా కట్టబెట్టిందని, ఈ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్రులు విభజించి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ ఆర్ఎస్ఎస్,బిజెపి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పర్శకరవి, ఈసం కృష్ణన్న, గడ్డం లాలయ్య, పాయం ఎల్లన్న, ఎట్టి గాదెయ్య, కల్తీ నరసన్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింత నరసన్న,మెంతిని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాలపై విలేకరుల సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ చివరి తేదీ, అనంతరం ఎన్నికల సంఘం ప్రకటించిన అభ్యర్థులు ఖమ్మం పార్లమెంటు పరిధిలో 35 మంది అభ్యర్థులు, మెహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని ఆమె తెలిపారు. జిల్లాలో 2024 ఏప్రిల్ 25 తేదీ వరకు మొత్తం ఓటర్లు 988238 కి గాను పురుషులు 4,79,626, మహిళా ఓటర్ లు 5,08550, ట్రాన్స్ జెండర్లు 62 మంది, ఎన్నారై ఓటర్లు 54 మంది, సర్వీస్ ఓటర్లు 748 మంది ఉన్నారని ఆమె తెలిపారు.జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్లు మొత్తం 1105 పోలింగ్ కేంద్రాలకు గాను ఇప్పటివరకు 1385 బ్యాలెట్ యూనిట్లను,1385 కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాడ్లు1551 కేటాయించడం జరిగిందని, ఇంకా 1931 యూనిట్ల కొరకు ఎన్నికల సంఘం కు అభ్యర్థులను పంపించినట్లు తెలిపారు. ఈవీఎం యూనిట్లు కేటాయించిన వెంటనే రాన్ డమైజేషన్ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో మే 4 నుండి 6 వ తేదీ వరకు హోమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని, జిల్లాలో85 సంవత్సరాలు పైబడిన వారు 362 మంది, దివ్యాంగ ఓటర్లు 388 మంది మరియు ఏ వి ఈ ఎస్ ఓటర్లు115 మంది ఉన్నారని దీనికిగాను 50 రూట్లల్లో 41 బృందాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2024 ఏప్రిల్ 25 తేదీ వరకు అసంబ్లీ ఎన్నికల తర్వాత మొత్తం 78890 ఎపిక్ కార్డ్స్ కొరకు దరఖాస్తులు అందాయని, దానిలో 77001 పంపిణీ చేశామని ఇంకా 1889 ఎ పిక్ కార్డులు రావలసి ఉన్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మోడల్ పోలింగ్ కేంద్రాలను మహిళ, దివ్యాంగుల, యువత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఇంకేందిరాల వద్ద 100% సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికల సరళని పరిశీలన చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో సమస్య ఆత్మక పోలింగ్ స్టేషన్లను మొత్తం 169 ప్రదేశాలలో 207 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్, పటిష్టమైన బందోబస్తు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందనికలెక్టర్ తెలిపారు. జిల్లాలోఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని మే 12వ తేదీ న అన్ని పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ చేస్తామని ఆమె తెలిపారు.జిల్లాలో ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని మే 4వ తేదీ నుండి 6 తేదీ వరకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ 1163 గాను ఏ పి ఓ లు 1163, ఓ పి ఓ లు 2326, మైక్రో అబ్జర్వర్ లు 240 మంది, పోలీస్ సిబ్బంది 2250, అదనపు సిబ్బంది 1037 మంది ఎన్నికల విధులకు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు.అధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద షామియానా, త్రాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ ర్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం కొరకు పత్రికా ప్రకటన, పాంప్లెంట్లు,బ్యానర్లు తదితర అనుమతుల కొరకు ఎం సి ఎం సి కమిటీ ద్వారా ముందస్తు అనుమతులు పొందాలని ఆమె తెలిపారు.ఈ పత్రికా సమావేశంలో డి వేణుగోపాల్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనే రెండక్షరాల పదం, దేశ చరిత్రనే మార్చేస్తుంది.

**-సిఆర్పిఎఫ్ డీఎస్పీ వృషాలిని, సీఐ కారుణాకర్**




పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని సిఆర్పిఎఫ్ డీఎస్పీ వృషాలిని అన్నారు. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు నుండి పంచాయతీ కార్యాలయం వరకు, పంచాయతీ కార్యాలయం నుండి ఎస్సీ కాలనీ మీదుగా టీఎస్-ఎస్పీ, సిఆర్పిఎఫ్, స్థానిక పోలీస్ బలగాలతో సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. అసాంఘిక శక్తులకు తావు ఇవ్వకుండా ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొని నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కవాతు కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య, కరకగూడెం ఎస్సై రాజేందర్, మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, కానిస్టేబుల్ శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన ఉండాలి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-ఈవీఎంలపై అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం లో ఉన్న ఈవీఎం గోడౌను పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్స్ ను కేటాయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసెండింగ్ అధికారులు, సహాయ ప్రిసెండింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం)పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్, కౌంటింగ్ వంటి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి, శిక్షణ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయన్నారు. ఈవీఏంలు, వీవీప్యాట్‌లపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదేని సమస్య తలెత్తిన యెడల తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన అవసరం అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# జే.ఎన్.టి.యూ ఫలితాల్లో సత్తా చాటిన సాయిస్ఫూర్తి విద్యార్థులు

సూర్య ప్రతినిధి/సత్తుపల్లి మేజర్ న్యూస్




జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జే.ఎన్.టి.యూ) హైదరాబాద్ బిటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బిటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జే.ఎన్.టి.యూ) హైదరాబాద్ సోమవారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో మండల పరిదిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేశారని కళాశాల పరీక్షల ఈసిఈ విభాగాధిపతి డా పాముల.శేఖర్ బాబు తెలియజేశారు.

బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు:

ట్రిపుల్ ఈఈఈ

1)వాడవల్లి.అనూష:21సి51ఏ0214-7.27/10 ఎస్.జి.పి.ఏ

2),సాధు.మహతి:21సి51ఏ0209-7.23/20

3)నిమ్మటూరి.హేమమాళవిక:22సి55ఏ0206-7.23/10 SGPA

%మెకానికల్ ఇంజనీరింగ్

1) దేవత. మోక్షిత్:22సి55ఏ0302-7.32/10 ఎస్.జి.పి.ఏ

ఈసిఈ

1, కొత్తూరు. చంద్రిక:21సి51ఏ0428-09/10 SGPA

%2) గార్లపాటి. శివాని:21సి51ఏ0454-7.77/10 ఎస్.జి.పి.ఏ

సియస్ సి

1) చల్లపల్లి .కావ్య:21సి51ఏ0508-8.05/10 SGPA

%2) కాశ్యం శెట్టి. హేమంత్ సింగ్-21సి51ఏ0520-7.59/10 ఎస్.జి.పి.ఏ

3) పానుగంటి.అభినయ-21సి51ఏ0530-7-59/10 ఎస్.జి.పి.ఏ

సియస్ఎం

1) కడెం నవ్య: 21సి51ఏ6624-7.95/10 ఎస్.జి.పి.ఏ

2) వనమా.గాయత్రి:21సి516647-7.82/10 ఎస్.జి.పి.ఏ

ఫలితాలు సాధించారు.

విద్యార్థులను ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు , సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి.పార్థసారథిరెడ్డి .విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి , సెక్రటరీ,కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి లు అభినందనలు తెలియజేశారు.

# గాలి అమృతప్పకు నివాళులు



వైకా. సూర్య మేజర్ న్యూస్:

వైరా మండలం అష్టగుర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి అమృతప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతని దశదినకర్మ లో పాల్గొని వారి కుమారులైన గాలి రాజీవ్, గాలి ప్రకాష్ ను మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదని తెలియజేసి గాలి అమృతప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగాటీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు నివాళులు అర్పించారు.వారితోపాటు అష్టగుర్తి గ్రామమాజీ సర్పంచ్ ఇటుకల.మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బిజెపి తోనే సాధ్యం

## బోనకల్ లోని 114 వ బూత్ లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం.. రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు దుద్దుకూరు వెంకటేశ్వర్లు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యమని రాష్ట్ర బిజెపి నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రమైన బోనకల్లు లో ని 114వ బూత్ అధ్యక్షుడు దొంతు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపునకై ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రిని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంపై నడిపించారన్నారు. పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాల అమలు చేశారని పేర్కొన్నారు రైతులు వ్యవసాయం పెట్టుబడి సాయం ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్ ముద్ర రుణాలు అందించారన్నారు ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావుకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు అవినీతి కి తావు లేకుండా నరేంద్ర మోడీ చేస్తున్న పరిపాలన పట్ల యువత సానుకూలంగా ఉందన్నారు వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లిందని త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించి ఖమ్మం నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు ఎన్నికల్లో బిజెపి పార్టీకి 400 ఎంపీ స్థానాలు



గెలుచుకుని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ల బిక్షపతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు దొంతు. జ్వాలా నరసింహారావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ, యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం, బిజెపి సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు మరీదు రామారావు, ఇటుకల సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి




ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ ఐపీఎస్

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ ఐపీఎస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను ట్రైనీ ఐపీఎస్ అవినాష్ తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ముందుగా ఎన్నికల రిలేటెడ్ రికార్డులను ఆయన పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మద్యం, నగదు మరియు ఇతరత్రా వస్తువుల సరఫరాను కట్టడి చేయాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం వాహనాలకు సంబంధించిన వివరాలను రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రణాళిక బద్ధంగా విధులను నిర్వహించాలన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, భయాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పోలీసు శాఖ అండగా ఉంటుందని చరణ్జిత్ సింగ్ ఐపీఎస్ భరోసా కల్పించారు. ఎన్నికల సజావుగా జరిగేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ట్రైనీ ఐపీఎస్ అవినాష్, మధిర సీఐ డి మధు, స్థానిక ఎస్సై మధుబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి....

## జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా..

### చింతకాని మండల ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి తండ్రా వినోద్ రావు....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

బిజెపి ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం రాత్రి చింతకాని మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఖమ్మం జిల్లాకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. బిజెపి పార్టీ ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించి వారి సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రతి ఇంటి నుండి బిజెపి పార్టీకి ఓట్లు అత్యధిక గా వేసి గెలిపించాలని కోరారు.అనంతరం అభ్యర్థి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు దుర్వినియోగం చేసారని



విమార్సించారు. తద్వారా ఖమ్మం జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. జిల్లాలో పామ్ ఆయిల్ రైతులకు బోర్డ్ తేవడంలో విఫలం అయ్యారని అన్నారు. ఖమ్మం నుండి తనను అవకాశం ఇచ్చి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాకు అన్ని రకాల వనరులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్ యువజన నాయకులు కొండ గోపి మద్దినేని వెంకటేశ్వర్లు అనగాని రామారావు నాగాచారి తాతారావు సికిందర్ సిద్ధార్థ్ తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యం లో లాప్టాప్ కు ఆర్థిక సహాయం

వైరా.సూర్యమేజర్ న్యూస్:

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అద్వర్యం లో రీజన్ చైర్ పర్సన్ లయన్ లగడపాటి ప్రభాకరరావు పుట్టినరోజు సందర్భం గా యంసీ.ఏ.చదువుతున్న విద్యార్థి గొల్లపూడి కి చెందిన చేపలమడుగు బెన్ని కు లాప్టాప్ కు లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జీ.యం.టి.కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,ఆర్సీ.లగడపాటిప్రభాకరరావు , తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ , జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.



## జిఎస్టి కోఆర్డినేటర్ గా వుండ్రు శ్యాం బాబు

### జోన్ చైర్మన్ లు గా పెనుగొండ ఉపేందర్ రావు ఉండ్రు వరలక్ష్మి






**వైరా. సూర్య మేజర్ న్యూస్:**
వైరా లయన్స్ క్లబ్ సీనియర్ మెంబెర్ ఉండ్రు శ్యామ్ బాబుకు జిల్లాలో ఉన్నత పదవి లభించింది. 320%జు% జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ గా ఖమ్మంలో జరిగిన 14వ జిల్లా కన్వెన్షన్ లో గవర్నర్ గా సెలెక్ట్ అయిన యారాల ప్రభాకర్ రెడ్డి నియమించారు. 320%జు% రీజియన్ లో వైరా లయన్స క్లబ్ కు చెందిన పెనుగొండ ఉపేందర్ రావుకు వైరా గ్రేట్ విజన్ క్లబ్ కు చెందిన ఉండ్రు వరలక్ష్మి కి జోన్ చైర్మన్ లుగా రీజియన్ చైర్మన్ గా డి పి సి రావు కు పదవులు లభించాయి. జిల్లాలో క్యాబినెట్ సెక్రటరీగా డిస్టిక్ చైర్ పర్సన్ గా జిఎంటి కోఆర్డినేటర్ గా అనేక పదవులునిర్వహించిన ఉండ్రు శ్యామ్ బాబుకు జీఎస్టీ కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల వైరా లయన్స్ క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జోన్ చైర్మన్ లు గా పదోన్నతి లభించటం పట్ల రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా మహిళా కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి తోటకూర శ్రీకాంత్ వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు గజ్జల కృష్ణమూర్తి చింతలపూడి వెంకటేశ్వరరావు చింతో జు నాగేశ్వరరావు అబ్బూరి రమేష్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ గంగవరపు కిషన్ రాయి కొమ్మినేని శివప్రసాద్ నాగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు..

నామా గెలుపే ధ్యేయంగా పని చేయాలి – సండ్ర

## మండల పార్టీ నాయకులతో సమావేశం

### ఆత్మవంచన చేసుకొని పార్టీ మారాల్సిన అవసరం లేదు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఆత్మవంచన చేసుకుని ఇతర పార్టీలోకి వెళ్ళవలసిన అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పెనుబల్లి మండల రామచంద్రరావు బంజర్ గ్రామంలో యలమర్తి శ్రీనివాసరావు నివాస ఆవరణంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్యాల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైయ్యారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొన్ని రోజుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని బిఆర్ఎస్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు గెలుపుకి బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను గుర్తెరిగి సమన్వయంతో బూతు స్థాయి నుండి ఓటర్లను చైతన్యవంతం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రానీయము అంటున్న కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీలోకి వెళ్లాలని ప్రయత్నిస్తున్నారని ఆత్మవంచన చేసుకొని ఇతర పార్టీల్లోకి వెళ్ళవలసిన అవసరం లేదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కనకాల వెంకటరావు, భుఖ్య ప్రసాద్, చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల సురేష్ బాబు, మందడపు అశోక్ కుమార్, కొప్పుల రంగారావు, తేజవత్ తావు నాయక్,మాఘం రాఘవులు, కర్రీ రామారావు, షేక్ గౌస్,శ్రీనివాస్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

### పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరీ సూచించారు.మండలం లోని పైనంపల్లి జిల్లా సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్టు ను సోమవారం సందర్శించారు. చెకోపోస్టుల వాహాన తనీఖీల రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కి తగు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు.చెకోపోస్టు వద్ద వాహానాల తనీఖీలు విస్తుతంగా చేపట్టాలని అన్నారు.ఒక్క వాహానం ను కూడ వదిలిపెట్టవద్దని అన్నారు.ఎట్టి పరిస్థితులలో తాయిలాలు జిల్లా లోకి రావటానికి వీలులేదని అన్నారు. ఎంతటి వారైనా సరే వాహానాలు ఆపి తనీఖీలు చేయాల్సిందేనని అన్నారు.24 గంటలు అప్రమతంగా ఉండాలని అన్నారు.అనంతరం పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.బీఎల్ వోలకు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఓటరు కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా




ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఫోల్ షిప్పులను పంపిణీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి చెక్ పోస్ట్ తనిఖీ అధికారి ఇరిగేషన్ ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు

### ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### ఓట్ల కోసమే బిజెపి ఎస్సీ వర్గీకరణ డ్రామా

### మాదిగల వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్ ను బొంద పెట్టాలి

### జిల్లా కాంగ్రెస్ నేత డా. కోటా రాంబాబు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం జిల్లాలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని మాదిగలు మరోసారి నిరూపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక దళిత ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసేందుకు బిజెపి, కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తోందని అన్నారు. బిజెపిలో ఏనాడు దళితులకు ప్రాధాన్యత నివ్వలేదని, రాష్ట్రపతులను సైతం దేవాలయాల గేటు కూడా తాకనివ్వని దారుణమైన చరిత్ర బిజెపిదని విమర్శించారు. బిజెపి నర నరాల్లో దళిత వ్యతిరేక భావజాలం ఉందన్నారు.మహనీయులు త్యాగాలకనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బిజెపికి ఈ ఎన్నికల్లో దళితులు, మాదిగలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ఆర్థిక భారాలను మోపినటువంటి బిజెపిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దళిత సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసీ, రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను మోసం చేసిన కేసీఆర్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. లౌకిక వాదాన్ని మరచి మతపరమైన గొడవలకు దారితీసే బిజెపిని ఓడించి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట అని గుర్తించి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. వున్న ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్ర పక్షమైన సీపీఐ పార్టీ ఎమ్మెల్యేలుగా వున్నారని రాబోయే ఎన్నికల్లో మన పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రామసహాయం కుటుంబం తమ ఆస్తిలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ తమ భూములను పంచిన కుటుంబం అన్నారు. ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ బొందయ్య, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, బొబ్బిల్లపాటి బాబురావు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మధిర మాజీ ఎంపీపీ యర్రగుంట లక్ష్మి రమేష్, టి.యం.హెచ్.డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి నండ్రు వెంకన్న మాదిగ, మధిర నియోజవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య మాదిగ, ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ, రూరల్ మండలం అధ్యక్షుడు జంగం వెంకయ్య మాదిగ, కూసుమంచి మండలం అధ్యక్షులు చిన్న భద్రయ్య మాదిగ, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మేకల రమేష్, రత్నబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

### మధిర గ్రీన్ ఫీల్డ్ ఇండోర్ స్టేడియం (ప్రభుత్వ డిగ్రీ కాళాశాల వెనక)లో షటిల్ బ్యాడ్మింటన్ , కబడ్డీ సమ్మర్ ఉచిత కోచింగ్ క్యాంప్.

### మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
షటిల్ బ్యాడ్మింటన్ మరియు కబడ్డీ సమ్మర్ ఉచిత కోచింగ్ క్యాంప్ ను మధిర పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ వారిచే నిర్వహించబడుతుంది. ఈ ఉచిత కోచింగ్ క్యాంపు మే ఒకటో తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు. నిర్వహించబడునని ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9849125569



# ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా గెలుపును భుజస్కంధాలపై ఎత్తుకున్న... బాణోత్ మదన్ లాల్

## "నామ"భారీ మెజార్టీతో గెలవబోతున్నాడు.. మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రిల్ 29)మండల కేంద్రమైన శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నందు వైరా బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్,వైరా ఎన్నికల ఇన్చార్జ్ ఆర్ జె సి కృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్ని నియోజకవర్గాల కంటే వైరా నియోజకవర్గంలో అధిక మెజారిటీ రావాలని ఖమ్మం ఎంపీ సీటు నామ నాగేశ్వరరావును గెలిపించి కేసిఆర్ కు కానుకగా ఇవ్వాలని వైరా నియోజకవర్గంలో నాకు వచ్చిన ఓట్ల కంటే రెట్టింపు ఓట్లు రావాలని,రాని పక్షంలో దానికి పూర్తి బాధ్యత నేనే వహిస్తానని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పది రోజులపాటు సైనికులుగా పనిచేసి ప్రతి ఇంటికి వెళుతూ బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి ఇంటికి తిరగాలని తెలిపారు.అలాగే రెండు మూడు రోజులలో సింగరేణి మండలంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



పర్యటన ఉంటుందని సుమారు 2000 నుంచి 3000 మందితో భారీ సభ నిర్వహిస్తున్నామని ఈ సభలో కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్,మాజీ జెడ్పిటిసి వీరేందర్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు నర్సింగ్ శ్రీనివాస్, జడల వెంకటేశ్వర్లు,ఇస్లావత్ బన్సీలాల్ ,డొంకెన రవీందర్, బత్తుల శ్రీనివాస్,లకావత్ లక్ష్మణ్,ఎంపీటీసీ శంకర్ ,జడల వసంత,ఎస్ కే గౌసుద్దీన్,రామారావు,అప్పారావు, హరీష్ ,ధరావత్ వికాస్ ,రాజేష్, వాంకుడోత్ సక్రు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందుకోవటం అభినందనీయం



**సామాజిక ఉద్యమ నేత గుంతేటి వీరభద్రయ్య**

**కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్**

గొప్పమానవతా మూర్తి రాజనీతజ్ఞుడు స్వర్గీయ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సేవ రత్నఅవార్డుతోపాటు ప్రశంసా పత్రాన్ని సీనియర్ ప్రముఖ జర్నలిస్టు ఎం బాబురావు అందుకోవటం అభినందనీయమని సామాజిక ఉద్యమ నేత ఖమ్మం పట్టణ ప్రముఖులు శ్రీ గుంతేటి వీరభద్రయ్య పేర్కొన్నారు.సోమవారం సామాజిక ఉద్యమ నేత వీరభద్రయ్య మాల మహానాడు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రపతి సేవరత్న అవార్డు అందుకున్న ప్రముఖ జర్నలిస్టు బాబురావుకు సాల్వాతో సత్కరించి ఘనంగా వారి సేవలను కొనియాడారు. సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగినటువంటి జర్నలిస్టు వృత్తిలో ఈ సమాజ మార్పు కోసం ఎన్నో కథనాలను



రాసి ఈ సమాజంలో మంచి కోసం పాటుపడే గొప్ప వ్యక్తులు జర్నలిస్టులని వారికి ఎటువంటి అవార్డులు రావటం సంతోషదాయకమని వీరభద్రయ్య చెప్పారు. సీనియర్ జర్నలిస్టుగా టీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వారు పత్రిక రంగంతో పాటు సమాజంలోని వివిధ రకాలుగా దివ్యంగులలగా ఉన్నటువంటి వారికి వృద్ధులకు సమాజంలోని పేద విద్యార్థులకు బాబురావు ఎన్నో రకాలుగా వారికున్న శక్తి మేర సేవలను అందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటువంటి సమాజంలో మార్పు కోసం సమాజంలో తమకు ఉన్నటువంటి శక్తి మేర సమాజం యొక్క అభివృద్ధికి పాటుపడటం జర్నలిజంలో నీతి నిజాయితీగా వ్యవహరించడం వంటి విధానాలు పట్ల వారికి ఎటువంటి అవార్డులు రావడం అర్హులకు పట్టం కట్టినట్టేనని చెప్పారు. ఇంకా వారు ఉన్నతమైనటువంటి అవార్డులను అందుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావుఉపాధ్యక్షులు కొరివి దయానంద్ సహాయ కార్యదర్శి కర్నే రాములు సెక్రటరీచల్లగా మల్ల శ్రీనివాసరావు కోశాధికారి మిన్నయ్య ప్రముఖ జర్నలిస్టు యోనా సురేష తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తిని కోల్పోయాము

**కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**

**కడసారిగా నివాళులు అర్పించిన కూనంనేని, బాగం**

**జన సందోహం , విప్లవజోహార్లు నడుమ అంతిమ యాత్ర**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :**

నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం వెంకటరెడ్డి అని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. ఆదివారం 97 వయస్సులో మరణించిన తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు సంఘ భత్తుల వెంకటరెడ్డి అంత్యక్రియలో సోమవారం గైగోళ్ళపల్లి గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తో కలిసి పాడేమోసి వెంకటరెడ్డి అంతి మయాత్రలో పాల్గొన్నారు. తొలుత సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆయన మృతదేహానికి పూలమాలలేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,గతంలో గైగోళ్ళపల్లి గ్రామపంచాయతీ కింద 8 తండాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. దాదాపు 4 వేల మంది ప్రజానికం మన్ననలు పొందిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందని ఆయన అన్నారు. ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఎర్రజెండాను, పేద ప్రజలను మాత్రం విడువ లేదని ఆయన కొనియాడారు. గ్రామంలో దాదాపు 300 ఎకరాల భూమిని పేదలకు



పంచిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టిన లొంగటం లేదని అప్పటి పెత్తందారుల ప్రభుత్వం 1975 వ సంవత్సరంలో ఆయనపై హత్య కేసు కుట్రతో ఆరు సంవత్సరాలు జైలు జీవితం గడిపారని ఆయన గుర్తు చేశారు. 1980 వ, సంవత్సరంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ పై 1569 ఓట్ల మెజార్టీతో గెలిచి రికార్డు సృష్టించారన్నారు . 1983 వ సంవత్సరంలో పాలేరు నియోజకవర్గం లో సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన భూపతిరావు గెలుపు కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ తర్వాత పాలక పార్టీలు ఆయన చంపడానికి ప్రయత్నిస్తే మూడు సంవత్సరాల కాలం పాటు అజ్ఞాతవాసం గడిపారన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ, గైగోల్లపల్లి గ్రామ అభివృద్ధిలో వెంకటరెడ్డి పాత్ర మరువలేనిది అన్నారు. గైగోళ్ళపల్లికి బీటీ రోడ్లు వేయించడం దగ్గర నుండి అంతర్గత రోడ్ల వరకు ఆయన ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని ఆయన గుర్తు చేశారు. గ్రామంలో 8 ప్రాథమిక పాఠశాల ఘనత కూడా ఆయనకే ఉందన్నారు. భద్రాచలం ఐటిడిఏ కు వెళ్లి ఇక్కడ ఉన్న గెలిచిన ప్రజలకు లోన్లు ఇప్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ, నేటితరం అనుసరించాల్సిన జీవిత గమనం వెంకటరెడ్డి అన్నారు. అని నిత్యం ప్రజలతో మమేక మవుతూ పార్టీ ఇచ్చిన పిలుపులను తూచాతప్పకుండా పాటిస్తూ ఎటువంటి వ్యతిరేక భావనలు కూడా చూపకుండా ఆయన జీవించిన జీవితం నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. 97 సంవత్సరాల పరిపూర్ణ జీవితంలో బీపీ షుగర్ లాంటి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యవంతంగా బతికాడంటే ఆయన మనసు ఎంత నిర్మలమైనదో గమనించాలన్నారు. ఆయన పయనించిన బాటలో నడవటమే ఆయనకు ఇచ్చే నిజమైన ఘన నివాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు మెడకంటి వెంకటరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాన్నబాల రామకృష్ణ , ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, వెంపటి సురేందర్, బాబు కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ తదితరులులి పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డ రైతు కుటుంబం

## మండాలపాడులో ఘోర అగ్ని ప్రమాదం

## రూ.10 లక్షలు పైన ఆస్తి నష్టం

## అగ్నికి ఆహుతైౖ పూరిల్లు, ఇల్లు గడ్డివాములు

## అగ్నికి సర్వస్వం కోల్పోయిన గాయం జగన్నాథం







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

పెనుబల్లి మండలంలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఇల్లు, ఆస్తి అగ్నికి ఆహుతై బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలోని గొల్లగూడెంలో సోమవారం మధ్యాహ్నం పూరి ఒక ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి అంటుకొని మూడు కుటుంబాలకు చెందిన పూరీ ఇల్లు, ఎడ్ల ఇల్లు, గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయి. వివరాలకు వెళితే.. గాయం జగన్నాథం పూరింటిలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి క్షణాల్లో ఇల్లు మొత్తం వ్యాపించి ఇంటిలోని సామాన్లుతో సహా పూర్తిగా దగ్ధమైందని పక్కనే ఉన్న వరిగడ్డి వాముకి మంటలు వ్యాపించి కాలి బూడిదగింది. అంతటితో ఆగకుండా మంటలు వ్యాపించి గాయం కృష్ణయ్య కు చెందిన చుట్టిల్లు, ఎడ్ల ఇల్లు, స్పోర్ట్స్ బైక్ కాలి బూడిద అయ్యాయి. సంకుల వెంకయ్యకు చెందిన ఎడ్ల ఇల్లు, పుల్లయ్య కు చెందిన వరి వడ్డివాములకు మంటలు టలు వ్యాపించి దగ్ధమయ్యాయి. గాయం జగన్నాథం నివాస గృహం పూర్తిగా దగ్ధమై ఇంటిలోని సామాన్లు ఖరీదైన వస్తువులు, బట్టలు, రెండు బంగారు చైన్లు, రెండు ఉంగరాలు, ధాన్యం అమ్మగా వచ్చిన లక్ష రూపాయల నగదు మంటలకు ఆహుతి అయ్యాయని కట్టు బట్టలతో నిలువ నీడ లేకుండా పూర్తిగా అగ్నికి ఆహుతి అయిందని బాధిత కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సర్వస్వం అగ్నికి ఆహుతి రోడ్డు మీద నిలబెట్టిన పరిస్థితి ఏర్పడిందని బాధిత రోదనలు స్థానికులను కలిసివేసింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో అందుబాటులోకి వచ్చి అదుపు చేసిన ఫలితం దక్కక పోవడంతో తమ ఇల్లు ఆస్తి మొత్తం మంటల్లో తగలబడి సర్వస్వం కోల్పోయామని బాధిత కుటుంబాలు విలపిస్తున్నారు. అగ్ని ప్రమాదంలో గాయం జగన్నాథంకు సుమారు ఆరు లక్షల వరకు నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయం కృష్ణయ్యకు సుమారు మూడు లక్షలు నష్టం వాటిలినట్లు సమాచారం. అగ్ని ప్రమాదం స్థలానికి తాసిల్దార్ గంట ప్రతాప్ రెవెన్యూ సిబ్బంది పోలీసులు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అగ్ని ప్రమాదంలో మొత్తం రూ.10 లక్షలు పైన నష్టం వాటిలినట్లు అంచనా వేస్తున్నారు. సర్వస్వం అగ్నికి ఆహుతై నిలువ నీడ



లేకుండా రోడ్డున పడ్డ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారాన్ని చెల్లించాలని ప్రజా సంఘాల నేతలు, రాజకీయ పార్టీ నేతలు, స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నామినేషన్ల ఉపసంహరణ తుది రోజు ఆరుగురు ఉపసంహరణ..





**ఖమ్మం సూర్య బ్యూరో:**

నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం మ. 3.00 గంటల వరకు 6 గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ లు ఉపసంహరించుకున్నారు. 1. సోమగాని నరేందర్, 2. మారం వెంకట రెడ్డి, 3. తండు ఉపేందర్, 4. పోట్ల నాగేశ్వరరావు, 5. లింగం కృష్ణ, 6. ఓడిత్యా వినోద, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరించగా 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

ఈ నెల 26న చేపట్టిన స్క్రూటిని లో 4 గురి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 41 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించారు. కాగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ తుది రోజున 6 గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ బరిలో 35 మంది ఉండగా, ఇందులో 4గురు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు వున్నారు.









# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ.. సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడితే కఠిన చర్యలు

## సోషల్ మీడియా వేదికగా విద్వేషకర,రెచ్చగొట్టే,అనుచిత పోస్టులపై నిఘా

## మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, సూర్య బ్యూరో:**

లోకసభ సాదారణ ఎన్నికల నియమావళి అమల్లో వున్నందున ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోషల్ మీడియా పోస్టులపై మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. విఘాతం కలిగించే ఫొటోలు, వీడియోలు పోస్ట్ చేసినా, వ్యక్తిగత దూషణలకు పాల్పడినా, ఇతరులను హెచ్చరిస్తూ పోస్టులు పెట్టినా చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సోషల్ మీడియా సైట్ల పై కమిషనరేట్ సోషల్ మీడియా యూనిట్ ఆధ్వర్యంలో 24/7 నిఘా పెట్టి పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, మొదలగు వాటిలో పౌరులు బాధ్యతగా నడుచుకోవాలి సూచించారు. ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి అనుచితమైన వాఖ్యలు, అనుచిత పోస్టింగ్ లు పెడితే చట్టప్రకారం కేసులు నమోదు చేసి, ఎలక్ట్రానిక్ డివైజ్ లు సీజ్ చేస్తామని అన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

## ఖమ్మం వన్ టౌన్ సిఐ

**ఖమ్మం సూర్య బ్యూరో:-**

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ సిఐ ఉదయ్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి 8 లక్షల విలువ చేసే 32 కిలోల గంజాయి, 5000/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు, మరో ఇద్దరు నిందుతులు పరారీలో వున్నట్లు పెర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. మిశాల్ అనే (ఏ 4) నిందుతుడు సూచనల మేరకు సికింద్రాబాద్ లో వుంటున్న (ఏ3 )నిందుతుడు సంజయ్ సింగ్ కు 32 కేజీల గంజాయి అప్పగించేందుకు ఒడిస్సా రాష్ట్రం,గజపతి జిల్లా,బోమిక గ్రామానికి చెందిన (ఏ 1) భరత్ అలియానా,52 సం,,(ఏ 2) పద్మ తుల అలియానా, 45 సం,, అనే ఇద్దరు నిందుతులు గంజాయిని విశాఖపట్నంలో తీసుకొని రైల్లో సికింద్రాబాద్ బయలుదేరారు. ఎవరికి అనుమానం రాకుండా సోమవారం ఖమ్మం రైల్వే స్టేషన్ దిగారు. మరో రైలులో సికింద్రాబాద్ వెళ్లెందుకు ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో వున్న రామాలయం దేవాలయం వద్ద వేచివున్నారు. అనుమానాస్పదంగా వున్న ఇద్దరినీ ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తసుకొని బ్యాగులు తనిఖీ చేయగా 32 కేజీల గంజాయి, ఐదు వేల రూపాయల నగదు వున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై క్రైం నెం.161/2024 యు/యస్ 8 (సి) ఆర్/డబ్యూ 20 (బి) (%ఊఊ%) (సి), 29 ఆఫ్ యన్ డి పి యస్ యాక్ట్ -1985 ఆఫ్ కింద ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు సిఐ తెలిపారు.



# ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి

**ఖమ్మం, సూర్య బ్యూరో..**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.





# ప్రచారంలో దూసుకుపోతున్న మహిళా నేతలు

## ఆర్ ఆర్ ఆర్ గెలుపే లక్ష్యం

## ఎమ్మెల్యే మట్టా రాగమయి, పొంగులేటి శ్రీలక్ష్మిల ప్రచారం



**పెనుబల్లి , సూర్య బ్యూరో:**

పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పొంగులేటి శ్రీలక్ష్మి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లి మండలం మండలపాడు, సూరయ్యా బంజర గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అఖండ మెజార్టీతో పార్లమెంటుకి పంపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకునే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని మట్ట రాగమయి దయానంద్, పొంగులేటి శ్రీలక్ష్మిలు ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ విజయం మనందరి విజయమని ఆమె అన్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజార్టీతో రామ సహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ..

## రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్.



**ఖమ్మం, సూర్య బ్యూరో..**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని పోటీచేయు అభ్యర్థుల ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అభ్యర్థుల వ్యయ వివరాల మొదటి తనిఖీ మే 1 న, రెండో తనిఖీ మే 6న, మూడో తనిఖీ మే 10 న చేపడతారని ఆయన అన్నారు. తనిఖీలు పై తేదీలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నూతన కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపడతారని ఆయన అన్నారు. అభ్యర్థులు లేదా అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు సంబంధిత వ్యయ రిజిష్టర్లతో పై తేదీలలో హాజరుకావాలని, లేనిచో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టబడునని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వన్యప్రాణి వేటగానిపై కేసు నమోదు నమోదు చేసిన ఫారెస్ట్ అధికారులు

**మధిర మేజర్ సూర్య :** మధిర పరిధిలోని నరసింహపురం సెక్షన్ లోని కాచవరం గ్రామానికి చెందిన వ్యక్తి వన్యప్రాణులను వేటాడుతున్నారని సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఒక వ్యక్తి ఇంటిపై నిర్వహించి రెండు కేజీల కనుజు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖమ్మం సిద్ధార్థ విక్రమ్ సింగ్ (ఐఎఫ్ ఎస్) తెలిపారు.సోమవారం మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడారు. నేరగాడు వలలను ఉపయోగించి రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అడవి జంతువుల అక్రమంగ వేటాడినట్లు తెలిపారు. భీమవరం రిజర్వ్ ఫారెస్ట్ లో ఎర్రుపాలెం మండలం, కాచారం గ్రామానికి చెందిన మార్తా శ్రీను ఖమ్మం జిల్లా ఇంటి వద్ద మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.విజయ లక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. సుమారు 2 కిలోల కనుజు(సాంబార్) మాంసం ను గుర్తించినట్లు తెలిపారు.తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని గౌరవ మేజిస్ట్రేట్ ముందు పర్చనున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విక్రమ్ సింగ్ ఐఎఫ్ ఎస్ తెలియజేశారు. ఈ తనిఖీలో ఎల్‌డబ్ల్యూ టూ ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కొండారెడ్డి, నరసింహపురం ఎల్‌డబ్ల్యూ త్రీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, కాచారం,రేంజ్ సిబ్బంది,మధిర రేంజ్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాచర్స్ పాల్గొన్నట్లు తెలిపారు.



## రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే...పొంగులేటి ప్రసాద్ రెడ్డి

-రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులకు సిద్ధం చేసేలా కాంగ్రెస్ రంగంలోకి దిగింది.

-పార్లమెంట్ ఎన్నికల్లో విజయకేతనమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ కసరత్తులు చేస్తోంది

-ఎత్తుకు పైఎత్తులు, తమదైన వ్యూహాలతో రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గద్దె దించి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా నాయకులు, శ్రేణులను సమాయత్తం చేసే దిశలో పార్టీ కార్యకలాపాలు మొదలయ్యాయి. శాసనసభ నియోజకవర్గాల వారీగా సమీక్షలు, పర్యటనలు జరుపుతూ, పార్టీ బలోపేతం దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**



సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పార్లమెంట్ అభ్యర్థి ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన రామసహాయం సురేందర్ రెడ్డి తనయుడు రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాకరవాయి పైనంపల్లి బీరోలు పిండిప్రోలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామసహాయం రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఐదు నెలల కాలంలో ఆరు గారంటీలో నాలుగు గారెంటీలు ఇప్పటికే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంటు స్థానాల్లో అత్యధిక మెజార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అరవింద రెడ్డి, కుమ్మరి కుంట్ల నాగరాజు, బెల్లం అభిలాష్ ,గంద్ర గోపాలరావు, ఎస్ కే మల్సూర్, చెన్న కృష్ణారెడ్డి, గుండా రఘురాం రెడ్డి, మట్టపల్లి చంద్రారెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి ఆత్మకూరి వెంకటరెడ్డి కొప్పుల రాంరెడ్డి గోపోజి రవికుమార్ షేక్ జాన్ బాబు నేతగాని వెంకన్న కమటం లక్ష్మణ్, కట్టుకూరు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు ఉపేందర్, మోరపాక నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు విక్రమ్ రెడ్డి, ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, దొడ్డ గురవయ్య, తాతా బిక్షమయ్య, దూదిమెట్ల వెంకట్, రావూరి యాకోబు రావు, జాల కిరణ్, చామకూరి నర్సయ్య టెంకటి నాగేశ్వరరావు చామకూరి కృష్ణమూర్తి చామకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ..

**-రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్.**



**ఖమ్మం, సూర్య బ్యూరో..**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని పోటీచేయు అభ్యర్థుల ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అభ్యర్థుల వ్యయ వివరాల మొదటి తనిఖీ మే 1 న, రెండో తనిఖీ మే 6న, మూడో తనిఖీ మే 10 న చేపడతారని ఆయన అన్నారు. తనిఖీలు పై తేదీలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నూతన కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపడతారని ఆయన అన్నారు. అభ్యర్థులు లేదా అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు సంబంధిత వ్యయ రిజిష్టర్లతో పై తేదీ లలో హాజరుకావాలని, లేనిచో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 చర్య లు చేపట్టబడునని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మట్ట దయానంద్**

**- ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించుకుందాం**

**- గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపు**

**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్....**



ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి వియం బంజర్ గ్రామంలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. వియ్యం బంజర్ గ్రామంలో 70 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వియ్యం బంజర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సమక్షంలో వియ్యం బంజర గ్రామములోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 70 కుటుంబాలలోని వందమందికి పైగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. డాక్టర్ మట్ట దయానంద్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మేకతొట్టి కాంతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మట్టా దయానంద్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి బహుమతిగా అందించాలని కోరారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి దోహద పడాలని పిలుపు నిచ్చారు. వియ్యం బంజర్ గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే రాగమయి అన్నివేళలా అందుబాటులో ఉంటుందని గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించి అబి వృద్ధికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు, వంగా వెంకటేశ్వర్లు, వంగా విజయ కుమారి, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా దామోదర్ రావు, బానోతు కృష్ణ, భుక్యా రాజబాబు, పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, ఈడ కమలాకర్, షేక్ భాషా, అన్నపురెడ్డి శ్రీనివాస్, దొంతు మాధవరావు, పొట్రూ వెంకటేశ్వర్లు, చీపు నరసింహారావు, మల్లెల రాజా, గోదా చెన్నారావు, ముత్యం సత్యం, బలగాని కృష్ణయ్య ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నేతలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**







మే 13న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మండల బిఆర్ఎస్ నాయకులు ఘనసాగుతం పలికారు. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా కు వస్తున్న సందర్భంగా తిరుమలాయపాలెం మండలం మాధురిపురం స్టేజి వద్ద మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై కేసీఆర్ బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ భాషబోయిన వీరన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసింది. గోల్‌మాల్ చేసింది. ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. రైతుబంధు, రైతు భీమా ఎవరికి రాలే... ప్రజలకు ప్రతీ మహిళకు 2500 ఇస్తామని చెప్పారు.. ఎంతమందికి ఇచ్చారని అన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ డిసెంబర్ 9న చేస్తామన్నారు. ఇప్పటి వరకు చేయలేదని అన్నారు. తెలంగాణలో భూముల ధరలు పెరిగి ఉండే.. ఇప్పుడు ఆ భూం మొత్తం పోతోందన్నారు. రియల్ వ్యాపారంపై బత్రికేవాళ్లంతా రోడ్లపై పడ్డారని అన్నారు. టీఎస్ బీపాస్ ద్వారా నిర్మాణాలకు అనుమతులిచ్చేవాళ్లం, కానీ నేటి ప్రభుత్వం అనుమతులన్నీ ఆపేసింది.. దీంతో ప్రజలు, వ్యాపారులు ఆగమవుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరావు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఖమ్మంలో జరుగు కేసీఆర్ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున మండల నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న మేడిదపల్లి మాజీ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ చంద్ర తండా మాజీ సర్పంచ్ బోడ మంచ నాయక్ రామడుగు సురేష్ రావు, ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ వాచ్చ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్మీ రవి, బానోత్ రవి పోలేపొంగు రామచంద్ర, పాలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నామా గెలుపే ధ్యేయంగా పని చేయాలి - సండ్ర

**-మండల పార్టీ నాయకులతో సమావేశం**

**- ఆత్మవంచన చేసుకొని పార్టీ మారాల్సిన అవసరం లేదు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఆత్మవంచన చేసుకుని ఇతర పార్టీలోకి వెళ్ళవలసిన అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పెనుబల్లి మండల రామచంద్రరావు బంజర్ గ్రామంలో యలమర్తి శ్రీనివాసరావు నివాస ఆవరణంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్యెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైయ్యారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొన్ని రోజుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని బిఆర్ఎస్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు గెలుపుకి బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను గుర్తెరిగి సమన్వయంతో బూతు స్థాయి నుండి ఓటర్లను చైతన్యవంతం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెల్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రానీయము అంటున్న కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీలోకి వెళ్లాలని ప్రయత్నిస్తున్నారని ఆత్మవంచన చేసుకొని ఇతర పార్టీల్లోకి వెళ్ళవలసిన అవసరం లేదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కనకాల వెంకటరావు, భుఖ్య ప్రసాద్, చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల సురేష్ బాబు, మందడపు అశోక్ కుమార్, కొప్పుల రంగారావు, తేజవత్ తావు నాయక్,మాఘం రాఘవులు, కర్రీ రామారావు, షేక్ గౌస్,శ్రీనివాస్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ద్వారా నే యాదవులు, కురుమలకు గుర్తింపు

## -డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే యాదవులకు, కురుమలకు గుర్తింపు వచ్చిందని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మండలకేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంఘం సమావేశం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యాదవులు, కురుమల పై ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 2006 లో గుర్తించి ఫెడరేషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నేడు యాదవులు,కురుమలకు సమాజంలో గుర్తింపు వచ్చిందంటే కాంగ్రెస్ వలనే అని గుర్తుంచుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం లో గొర్రెల పంపిణీ లో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు.అక్రమాలకు పాల్పడ్డ వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గురించిందని అన్నారు.వారికి శిక్ష తప్పదని తొక్కదని హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపుతో యాదవులు కురుమల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ఆయన గెలుపు కోసం సంఘం సభ్యులు సైనికుల పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ డైరెక్టర్ మల్లె బోయిన శ్రీనివాసరావు సీతారాములు మార్టికోటి వెంకటేష్ రవి శేఖర్ చిలకల భూషయ్య లిక్కి హనుమంతరావు మేకల శ్రీను,మన్నె కోటేశ్వరరావు,ఎర్రబోయిన నరసయ్య, నవీన్,బాలిన శ్రీశైలం, మట్టెల నాగేశ్వరరావు,ఎర్రయ్య, సురేష్, పరిటాల వల్లరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు ఐక్యంగా ఉండండి

## -క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్



కల్లూరు,సూర్య మేజర్ న్యూస్( ఏప్రిల్ 29):

తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని ఎటువంటి భేదాలు లేకుండా నడుచుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. సోమవారం కల్లూరు లో ఎన్ఎస్పి నందు బెతేస్తా ప్రార్థన మందిరం లో ఏఐసిసి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ , ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు నిర్మల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవ సమస్యల పరిష్కారం కై తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వం నుండి క్రైస్తవులకు వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులు ఎటువంటి తారతమ్య భేదాలు లేకుండా అందరూ ఏకతాటిపై ఉండి క్రీస్తు ప్రేమను ప్రకటించాలని ఆయన కోరారు. దైవజనులు టీ నిర్మల్ కుమార్ జన్మదిన%శీ% ను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ క్రైస్తవుల పట్ల ఉన్న పలు విషయాలు ఆయనతో చర్చించి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు వాటిపై సానుకూలంగా స్పందించి తప్పకుండా వాటిని పరిధిలో తీసుకొని పరిశీలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దైవ జనులు బిషఫ్ ప్రియనార్డ్, పాస్టర్ రమేష్, ఏఐసిసి మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,మండల ఉపాధ్యక్షులు జాన్ పరంజ్యోతి, సుందర్ రాజు, తల్లాడ మండల అధ్యక్షులు కెనడి రాజు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 138వ మే డేను ఎనిమిదిగంటల పని దినలరద్దువ్యతిరేకిస్తు పోరాడుదాం

## -ఐఎఫ్టియుఖమ్మంజిల్లాసహాయ కార్యదర్శివై బాబు



వైరా. సూర్య మేజర్ న్యూస్:ఃు

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పరిధినాల కై కార్మికులు పొరటాలు నిర్వహించాలని వై. బాబు పిలుపునివాడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా వెట్టీ చాకిరికి వ్యతిరేకంగ యాజమాన్యాల బానిసత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పనితీరం కోసం మహోత్తరా పోరాటలు నిర్వహించడం జరిగింది. ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగిస్తున్నారని పరిస్థితి ఉంది కానీ దేశంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం మొత్తం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్నారని పరిస్థితి ఉన్నదనిలి ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి వై బాబు అన్నారులి. సోమవారం వైరా విక్రమ్ భవన్లో వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కమిటీ సమావేశం బ్రాంచి కమిటీ నాయకులు నాగుల్ మీరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం కొచ్చినంగా ఆదానే అంబానీలకు అనుకూలంగా తమ విధానాలని ప్రవేశ పెడుతున్నారని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఎనిమిది గంటల పది దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసే పరిస్థితి కేంద్రంలో కొనసాగుతున్నదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు అన్నారు నేడు నిత్యాస వస్తూ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి పెట్రోల్ డీజిల్ రేటు పెరుగుతున్నాయి కానీ అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వేతనాలు పెంచడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారన్నారు చికాగో అమరవీరుల సాక్షిగా ఎనిమిది గంటల పనిదానం కోసం కార్మికుల హక్కుల కోసం దేశంలో ప్రపంచంలో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని వారు కార్మిక వర్గానికి పిలుపులో జరిగింది మేడే 138వ సంవత్సరం అవుతున్న సందర్భంగా కార్మికులు రాబోయే ఎన్నికల్లో హిందూ పాసిజానికి వ్యతిరేకంగా బిజెపికి వ్యతిరే కంగా తన ఓటు హక్కును ఉపయోగించకొవలని కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె లాల్మియా వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్ సైదా రాజు మీరా అజ్మత్ రసూల్ వినోద్ చక్రపాణి జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి..

## -ఉపాధి హామీ పనికి రోజువారి వేతనం 600 రూపాయలు చేయాలి..

## -వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలి..






సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 29)ఉపాధి హామి వేతనం 600 రూపాయలు,వెంటనే అమలు చేయాలి.పని ప్రదేశంలో తేలు పాములు దర్శనం.భయభ్రాంతులకు గురైన ఉపాధి కూలీలకు తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం,ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకుల బందెల వెంకయ్య,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేస్తున్నారు.సింగరేణి మండలం మాదారం గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై పోరాటం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు బందెల,,వెంకయ్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.పని ప్రదేశంలో సోమవారం తేళ్లు,పాములు దర్శనమిచ్చాయని అన్నారు.పని ప్రదేశంలో ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని.తక్షణమే టెంట్లు మెడికల్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారని ఆయన అన్నారు.ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి మాట్లాడుతూ..ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ఎంఎంఎస్)పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్యలను అని అన్నారు.ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి.వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి.పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి. వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలి,ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి.ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 20లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 600రూపాయలు వేతనం ఇవ్వాలి.పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు.మంచినీళ్లు,టెంటు సౌకర్యం వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి,గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు(తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీవో అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి.ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి,12000 రూపాయలు జీవన భృతి అమలు చేయాలని.మహిళలకు 2500 రూపాయలు వెంటనే బ్యాంకు ఖాతాలు వేయాలని ఆయన అన్నారు.పై సమస్యలను అమలు చేయాలని సింగరేణి మండల అభివృద్ధి అధికారికి ప్రతిదీ బృందం వినతి పత్రం అందజేశారు.పని ప్రదేశంలో సంగం నాయకులు డిఆర్డిఓ పిడిఆర్ సన్యాసియ్యకి శారవాణిలో(ఫోను ద్వారా) సమాచారం తెలపగా వెంటనే స్పందించి టెంట్లు మంచినీళ్లు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు గుగులోతు తేజ నాయక్,మండల నాయకులు తాటిపాపారావు.రావుల నాగేశ్వరావు,ధరావత్ సక్రు నాయక్(డ్రైవర్) కోయిల శ్రీనివాసరావు,వేములపల్లి వీరన్న కోయిల ఉపేందర్,కావేటి ఎంకన్న,చీమల నారాయణ,కోయిల ఊసెయ్య. కాప ప్రసాదు చీమల పుల్లయ్య నాలి నాగమ్మ,నాగమ్మ సుజాత,కౌసల్య,భవాని. పాల్గొన్నారు.

# ధాతృతం చాటుకున్న బానోత్ మంగమ్మ





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి గ్రామం ఎస్సీకాలనికి చెందిన కామ రాంబాబు కొద్ది రోజుల నుండి తీవ్రమైన జ్వరం మరి యు కామెరళ్లతో బాధ పడు తున్నాడు. అతనికి మెరుగైన వైద్యం చేయించడం కోసం వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడు తున్న విషయంను ఉపాధ్యా యుడు ఆంగోత్ రమేష్ ద్వారా తెలుసుకొన్న కారేపల్లి నివాసి బానోత్ మంగమ్మ రాంబాబుకు మైరుగైన వైద్యం కోసం 5000 రూపాయలను అంది ంచడం జరిగింది. ఇటువంటి సహాయం కార్యక్రమంను రాంబాబు కు అందించినందుకు మంగమ్మ గారికి రాంబాబు కుటుంబ సభ్యులు మరియు కాలనీ వాలుసు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ రమేష్, మోసం యుగేందర్, పెరసాని సందీప్, శివ కృష్ణ, సరస్వతి, నాగరాణి, షాకీర్, విక్రమ్ పాల్గొన్నారు.

# మీ బిడ్డను ఆశీర్వదించండి

**- పార్టీలకతీతంగా పని చేశా**
**-గిట్టుబాటు ధర కోసం పార్లమెంట్ లో కొట్లాడా...**
**-నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు**
**-ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం**









**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను... మీ వాడిని... ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ...ఇక్కడే రూ లకు రోజు కూలీగా పని చేసినోడిని... మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం డిఆర్ డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి, కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, తాను మీ వాడినని, జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కోట్లాడి, నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. రైతు బిడ్డను కనుకనే కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు పార్లమెంట్ సాక్షిగా అడ్డుకున్నానని చెప్పారు. వాటిని వెనక్కి తీసుకునేంత వరకు కేంద్రంతో కొట్లాడానని తెలిపారు. రైతుకు కనీస గిట్టుబాటు మద్దతు ధర కోసం పార్లమెంట్ ను స్తంభింపజేసినట్లు తెలిపారు.క్షేత్ర స్థాయిలో గడప గడపకు వెళ్లి తలుపు తట్టి, కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దొందూ.. దొందే..

**- చేతి గుర్తు చేయిచ్చింది**
**-కారూ... బేకారు చేసింది**
**- ముస్లిం మైనార్టీలకు చట్టసభలలో ప్రాతినిధ్యం కరువు**
**-ఇలాగైతే నోటా వైపు మొగ్గు**
**-తెలంగాణ తొలి ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్**
**-మహమ్మద్ జహీర్ అలీ**

**సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రం నుండి అసెంబ్లీలో , పార్లమెంట్లో ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యం రోజురోజుకు కరువవుతున్న నేపథ్యంలో మైనార్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు దొందూ... దొందే... చేతి గుర్తు చెయ్యిచ్చింది..కారు ... బేకారు చేసింది. బీఆర్ఎస్ నుండి , కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణ అసెంబ్లీలో ముస్లింల ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఇలాగైతే ముస్లిం మైనార్టీ వర్గాలు త మ రాజకీయ భవిష్యత్తు కోసం మరో ప్రత్యామ్నాయాన్ని అన్వేషించక తప్పదని తెలంగాణ రాష్ట్రంలో గల ముస్లిం మైనార్టీలు ప్రస్తుతం ఆలోచిస్తున్నారని తెలంగాణ తొలి ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యులు తొలిసారిగా ఒక ముఖ్య మైనార్టీ మంత్రిగా లేకపోవడం శోచనీయమైన అంశంతో పాటు సిగ్గుచేటు గా ఉందని జహీర్ అలీ అంటున్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయన స్పందిస్తూ ... ప్రస్తుత రాజకీయాలపై తీవ్రంగా విమర్శలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీ ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీలు ముస్లిమ్ మైనార్టీలకు ఎన్ని సీట్లు కేటాయించారు ? మైనారిటీల జనాభా దామాషా ఎంతా? వారి కిచ్చిన సీట్ల లలో గెలుపు సాధ్య సాధ్యాలు ఎలా ఉంటాయి? పార్టీలు ఆలోచించాయా ? తెలంగాణా లో ముస్లిం మైనార్టీల శాతం 12 , రాష్ట్రం లో అసెంబ్లీ నియోజక వర్గాలు 11 9 కాగా , కనీసం 6 సీట్లు ముస్లిమ్ మైనార్టీలకు ఇవ్వాలని కోరే అవకాశం కూడా ముస్లిమ్ మైనార్టీలు .... గొంతు విప్పే దైర్యం చేయలేక పోతున్నా రు. ఎస్ సి, ఎస్టీ లకు రాజ్యాంగం రిజర్వేషన్ల హక్కు కలిపించ కుంటే... ఈ రిజర్వేషన్ల ద్వారా రాజకీయా ప్రాతినిధ్యం లభించకుంటే... ప్రస్తుత పరిస్థితులలో ఎస్ సి లు , ఎస్టీ లు .. బాంచన్... దొర అంటూ జీవించి ఉండాల్సి వచ్చేది. కాంగ్రెస్స్ కూ, బీ ఆర్ ఎస్ కు గాని మైనార్టీలంటే ... ఏ విధమైన ప్రేమ అనేది లేదని... వారిని ఇంకా ఓటు బ్యాంకు గా నే పరిగణిస్తున్నారని ....అనుకోవడానికి ఈ పార్ల మెంట్ ఎన్నికలో... కాంగ్రెస్ పార్టీ 1 ముస్లిం మైనార్టీ కి అదికూడా ఎట్టి పరిస్థితుల్లోనూ గెలువలేని హైద్రాబాద్ కేటాయించడం , ముస్లిమ్ మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కల్పన కూ హామీ ఇచ్చిన బీ ఆర్ ఎస్ 17 లోక్ సభ సీట్లలో ఒకటి కూడా ముస్లిం మైనార్టీలకు కేటా యించక పోవడం.... వెనుక ఎలాంటి సంకేతాలు కనిపిస్తున్నాయి? అర్దం కాని స్థితి లో ముస్లిం మైనార్టీలు లేరని జహీర్ అలీ అంటున్నారు. ఇలాంటి నేపథ్యం లో ముస్లిమ్ మైనార్టీలు నో టా కూ ఓ టూ వేస్తే పోయేదేముంది ? బీ జే పీ , ఆ ర్ ఎస్ ఎస్ లు హిందుత్వ వాదంతో హిందువుల ఓట్ల ఏకీకరణ చేసిన అనంతరం గుజరాత్ తదనంతరం ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ తదితరులు ఉత్త రాది రాష్ట్రాలలో విజయాలు సాధించి , దక్షిణాది రాష్ట్రాలలో మఖ్యం గా కర్నాటక రాష్ట్రాన్ని కూడా తన ప్రయెగా శాల గా ఎంచుకుంది. ఇది ఇక్కడ వికటించింది. బీ జె పీ.. నినాదం.. సబ్ కా సాత్, సబ్ కా వికాస్.. ముస్లిమ్ మైనార్టీలకు, క్రిష్టియన్లకు పైనా చెప్పుకున్న రాష్ట్రాల లో ఒక్క సీటు కేటాయించకుండా , మంత్రి వర్గంలో ఒక్కరికీ మంత్రి పదవి ఇవ్వన్నీ విధానం... విశ్వ గురు కీ, కీర్తి కిరీటం ఎలా ధరింప చేస్తోంది ? కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలు కూడా పరో క్ష కంగా బీ జె పీ బాటలో... పోతున్నాయా? అనే అనుమానాల కూ తావుని స్తున్నాయి. ముస్లిమ్ మైనార్టీల పట్ల నిజంగా కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ లకు ప్రేమ ఉంటే.. తగిన విధంగా సీట్లు ప్రసాదించి, మంత్రి వర్గంలో ప్రాతి నిధ్యం కల్పించే వారు. అలా చేయకుండా... మైనార్టీల పట్ల సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తుంటే... మైనారిటీలు ఏమీ చేయాలి? సరే , అయితే అనుకోని నోటా కూ ఓటేస్తే సరి. లేకుంటే వ్యూహాత్మ కంగా మరో పార్టినో... ఇండి పెండెంట్ కో మద్దతు నిస్తే మంచి ది. రాజకీయ, ఆర్థిక , సామాజిక రంగాలలో ... తగిన ప్రాతి నిధ్యం లభించని జాతి కనుమరుగు కావటం ఖాయం. కాబట్టి ముస్లిం మైనార్టీలు ఆలోచించాలని మనవి. పలు పార్టీలు , పాలకులు అవలం బిస్తున్నా విధానాలకు వ్యతిరేకంగా.. ఎస్ సి లు, ఎస్టీ లు, బీ సీ లు , మైనార్టీ లు సంఘటితం కావాలి. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడు కోవాలి. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయాలి. మన సాది కారతకు... మన బహు జన రాజ్యం ఎర్పాటు చేసుకోవాలి అంటూ... జహీర్ అలీ పిలుపు నిస్తున్నారు.



## నూతన వధూవరులకు ఆశీర్వాదం



వైరా.సూర్య మేజర్ న్యూస్: ఏనుకూరులోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నూతన వధూ వరులు షేక్ సాజియా, షేక్ అరాఫత్ లను పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ఆశీర్వదించారు. వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు విజయభాయి, ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, సిపిఎం నియోజకవర్గ నాయకులు వీరభద్రం నాయక్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, గుత్తా వెంకటేశ్వరరావు, ఆరెం రామయ్య, నాగరాజు, రమేష్, అశోక్, బాలాజీ నాయక్ తదితరులు ఆశీర్వదించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



వైరా.ఏన్కూరు.సూర్య మేజర్ న్యూస్: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్,వైరా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ పరిశీలించారు .సూర్యతండ,రాయమాదారం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ,తగిన వసతులను కల్పించాలన్నారు.త్రాగునీరు,విద్యుత్,టాయిలెట్లు తగిన సౌకర్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు ,ఎండిఓ ఎస్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి



ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాదం ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చే వ్యక్తిని చేర్చుకోవద్దని కార్యకర్త ఆత్మహత్య యత్నం



సూర్య మేజర్ న్యూస్: బిఆర్ఎస్ పార్టీ ఆటో వర్కర్స్ యూనియన్ లీడర్ గా పని చేసిన పాల్వంచ కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ... సోమవారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయం ఎదుట యూపీహెచ్ కాలనీ ఆటో అడ్డకు చెందిన తోట సైదులు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు.సైదులు నుపలువురు అడ్డుకుని సమస్యకు పరిష్కారం కాదని సర్ది చెప్పారు.పాల్వంచ కృష్ణ ను కాంగ్రెస్ పార్టీలో జాయిన్ చేసుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చనిపోతానని హెచ్చరించాడు.

## కెసిఆర్ ఖమ్మం పర్యటన పై స్పందించిన టిడిపి నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

ఏప్రిల్ 29 ఖమ్మం నగరం: తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో టీఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి భాస్కరరావు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పది సంవత్సరాల కాలంలో ఫామ్ హౌస్ కే పరిమితమై ఈరోజు రోడ్లపై ఓట్లు అభ్యర్థిస్తూ తిరగటమే కాక కాంగ్రెస్ ప్రభుత్వం కూల గొడతం అని ముగ్గురు మాజీ మంత్రులు పదే పదే అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు పదేళ్ల కాలంలో 43 వేల మంది ఆర్.టీ.సి కార్మికులను మోసం చేసి 2017-21 పి.ఆర్ సి ఇవ్వకుండా ద్రోహం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లో అమలు చేసిందని అన్నారు మీ పాలనలో భూకబ్జాలు దందాలు అవినీతిమయ పాలనలో అప్పుల పాలు చేసి మళ్లీ అధికారం కోసం ప్రజల్లో కనిపించని నాయకత్వం ఎన్నికల సమయంలో పర్యటించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దురుసు తత్వం టిడిపి పార్టీని భూస్థాపితం చేస్తానన్న కెసిఆర్ మాటలు రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చేసిందని ఇది తెలంగాణ ప్రజలకి తెలిసిన విషయమే అన్నారు ప్రపంచ దేశాలు పాలనలో గర్వించ దగ్గ వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సుపరిపాలన అందించిన విషయం తెలుగు ప్రజలకు తెలుసునని అలాంటి వారిని దుర్మార్గుడని ద్రోహి అని దర్టీ పొలిటిషన్ అని నోటికొచ్చినట్టు తిట్టరని అంతేకాక బాబుని అక్రమంగా అరెస్టు చేసిన తరుణంలో తెలంగాణలో బాబు అభిమానులను ధర్నాలు చేయొద్దని ఆంధ్రలోనే చేసుకోవాలని సీఎం జగన్ కు సపోర్ట్ గా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు జీర్ణించుకోలేక పోయామని దాని ఫలితమే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పామని అన్నారు కాంగ్రెస్ పార్టీ మీద మాకు ప్రీతి లేదని కానీ బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడమే మా ధ్యేయం అని అందువల్లే కాంగ్రెస్ పార్టీతో జత కలిసి బిఆర్ఎస్ పార్టీని ఒడగొట్టడమే మా లక్ష్యం అన్నారు కొందరు నాయకులు కమ్మ సంఘాన్ని రెచ్చగొడుతూ ఓటు బ్యాంక్ గా మార్చుకొనే ప్రయత్నం చేస్తున్నారని కులం పేరుతో నామ కి ఓటు వేస్తే బిఆర్ఎస్ కే పోతుందని అన్నారు ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి కమ్మ సంఘాన్ని రెండు గ్రూపులుగా విడగొట్టి పార్టీలకు పూషారని అన్నారు కానీ ఆనాడు ఎన్టీఆర్ కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల కోసమే టిడిపి స్థాపించారని చరిత్ర తెలుసుకోవాలని అన్నారు ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని బాబు మీద అనుచిత వ్యాఖ్యలు దుష్ప్రచారం మానేస్తేనే తెలంగాణ రాష్ట్రంలో మీ పార్టీ ఉంటుందని లేకుంటే కనుమరుగైపోతుందని హెచ్చరించారు మొన్నటికి మొన్న కేసీఆర్ ఆంధ్రా రాజకీయాల్లో వేలు పెట్టి మళ్లీ జగన్ గెలుస్తున్నారు అనడం టీడీపీ శ్రేణుల్లో ద్వేషం పెరుగుతుందని రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎన్నికల మాదిరిగానే కాంగ్రెస్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదని అన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న మహిళా నేతలు

### -ఆర్ ఆర్ ఆర్ గెలుపే లక్ష్యం

### - ఎమ్మెల్యే మట్టా రాగమయి, పొంగులేటి శ్రీలక్ష్మిల ప్రచారం

సూర్య మేజర్ న్యూస్: పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పొంగులేటి శ్రీలక్ష్మి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లి మండలం మండలపాడు, సూరయ్యా బంజర గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అఖండ మెజార్టీతో పార్లమెంటుకి పంపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకునే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని మట్ట రాగమయి దయానంద్, పొంగులేటి శ్రీలక్ష్మిలు ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ విజయం మనందరి విజయమని ఆమె అన్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజార్టీతో రామ సహాయం రఘురాం రెడ్డిని



గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి రఘురాం రెడ్డి ప్రచారం

### - ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఓట్ల అభ్యర్థన, - కదిలొచ్చిన వామపక్ష నాయకులు

ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్: సీపీఐ, సీపీఎం బలపర్చిన ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రచారం చేశారు. అక్కడ హమాలీలు, వ్యాపారులు, రైతులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు వెన్నంటి ఉండి..యార్డు మొత్తం తిప్పారు.ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉండి, పాలన సాగిస్తానని తెలిపారు.పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. భారీ మెజారిటీ అందించి..విజయ ఢంకా మోగిద్దామని అన్నారు.కామ్రేడ్లమంతా మీ వెంటే.. అని సీపీఎం సీనియర్ నాయకులు యర్రా శ్రీకాంత్ కోరారు. పెవిలియన్ గ్రౌండ్ లో.. రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం ఉదయం వాకర్లతో మాట్లాడారు. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మనుకొండ రాధా కిషోర్, నాయకులు జొన్నలగడ్డ రవి, దీపక్ చౌదరి, ఎండీ.ముస్తఫా, జ్యోతిర్మయి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.





# పదేళ్ల పాలనలో నరేంద్రమోదీ, కేసీఆర్ వనరులను దోపిడీ చేశారు

**-దేశంలో ఉన్న వనరులను దామాషా ప్రకారం పంచడమే కాంగ్రెస్ లక్ష్యం.**

**-ప్రజా భవన్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.**

**సూర్య మేజర్ న్యూస్:**

పదేళ్ల పాలనలో దేశంలో నరేంద్రమోదీ, రాష్ట్రం లో కేసీఆర్...ఆయన కుటుంబ సభ్యులు కలిసి దేశంలో,రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను దోపిడీ చేసి సమాజాన్ని చిన్నభిన్నం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఖమ్మం లో విడిఓఎస్ కాలనిలో ఉన్న ప్రజాభవన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలోరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి భట్టి విక్రమార్క మాట్లాడారు.రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే ల సారథ్యంలో దేశంలో ఉన్న వనరులను,సంపదను,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని కుటుంబాన్ని నిర్మించడం,దేశంలో ఉన్న సంపద వనరులను దామాషా ప్రకారం పంచడమే కాంగ్రెస్ పార్టీ రెండు ఏజెండాల లక్ష్యమని రాహుల్ మాటలను భట్టి గుర్తు చేశారు.బీజేపీ క్రోని క్యాపిటలిస్టు ఆదాని,అంబానీ లకు దేశ సంపదను దోచి పెడుతోందని విమర్శించారు.సమాచారం నిమిత్తం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనేడు లోక్ సభ,అసెంబ్లీ స్థాయిలో సమన్వయ కమిటీ లు వేస్తున్నట్లు భట్టి చెప్పారు.కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న సహజ సంపదను దోపిడీ చేసి అప్పుల పాలు చేశారని భట్టి ఆరోపించారు.అధికార దాహంతో కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని కూల్చుతామని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిందన్నారు.క్వాలిటితో కూడిన అంతరాయం లేని విద్యుత్ ను అందిస్తున్నట్లు చెప్పారు.ప్రణాళిక బద్దంగా త్రాగునీటి ఎద్దడి లేకుండా చూస్తున్నట్లు తెలిపారు.కేసీఆర్ పాలనలోసెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కు ఇచ్చే బకాయిలను,వంద రోజుల పనిదినం కింద పని చేసే ఉద్యోగులకు ఇచ్చే జీతాల మొండి బకాయిలు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడేవారికి కాంగ్రెస్ పార్టీ బాసటగా నిలిచిందన్నారు.వాళ్లకు వాయిదాల ప్రకారం జీతాలు చెల్లించేందుకు కాంగ్రెస్ పార్టీ చేయుతను ఇచ్చిందన్నారు.కేసీఆర్ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పే పనిలో నిమగ్నమయ్యాడని విమర్శించారు.శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో కూర్చొని కరెంట్ పోకముందే,కరెంట్ పోయిందని అసత్య ఆరోపణలు చేస్తూ ట్విట్టర్ లో పెడుతున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లు పాలించిన పాలకులు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.అవాస్తవలను ఆధారాలతో బయట పెడుతున్నప్పటికి,కాంగ్రెస్ పార్టీపై సిగ్గులేకుండా అబందాలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు భట్టి చెప్పారు.లోక్ సభ ఎన్నికల్లోరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని కోరారు.యూనివర్సిల్లో ఉండి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టూడెంట్స్ ఖాళీ చేయాల్సిన అవసరం లేదన్నారు.చైతన్యవంతులయినఖమ్మం జిల్లా ప్రజలు జరగబోయే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘు రాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భట్టి విక్రమార్క ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ వచ్చేందుకు కృషి చేయాలి. (రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు)రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజల కృషి ఎంతో ఉందన్నారు.అలాగే దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు సహకరించాలని



కోరారు.రఘు రాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల 4న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను సక్సస్ చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి జిల్లాకు కేసీఆర్ ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి...(రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి)జిల్లాలో బస్ యాత్రలో పాల్గొనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి జిల్లాకు ఏమి అభివృద్ధి చేశారో,తన ఉపన్యాసం లో చెప్పాలని సవాల్ విసిరారు.మతతత్వ బీజేపీ పార్టీని,రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేలా...గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా ప్రజలు తీర్పు ఇచ్చారో,రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో అదే తీర్పు ఇవ్వాలని తెలిపారు.నిసిగ్గుగా అధికారంలో నుంచి దిగి ఐదు నెలలు అయిన,ఇంకా అధికారంలో ఉన్నామని అపోహలో ఉండి కేసీఆర్ మాట్లాడుతున్నడని ఎద్దేవా చేశారు. చేతిలో కర్ర పట్టుకుని నటిస్తూ...రైతన్నలపై,యువత,అడబిడ్డలపై వల్లబానిన ప్రేమ ను కేసీఆర్ వలకబోస్తున్నాడని పొంగులేటి ఆరోపించారు.గతంలో బిఆర్ఎస్ కు కొన్ని సీట్లు అయిన వచ్చాయి...ఈసారి బిగ్ జీరో ను మూటగట్టుకొనున్నారని స్పష్టం చేశారు. మతత్వ పార్టీకి గతంలో నాలుగు సీట్లు వచ్చాయి.ఈసారి రెండు సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

# రేవంత్ రెడ్డి వంటి దద్దమ్మలు మనకు ఎందుకు




**-తెలంగాణ రాష్ట్రంలో మనం 12 సీట్లు గెలవబోతున్నాం.**

**-రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతోంది.**

**-బస్ యాత్రలో మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు...**

**సూర్య మేజర్ న్యూస్:**

సీఎం రేవంత్ రెడ్డి దద్దమ్మలు మన రాష్ట్రానికి ఎందుకని మాజీ సీఎం కేసీఆర్ ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్త బస్ యాత్ర పర్యటనలో భాగంగా కేసీఆర్ ఖమ్మం చేరుకున్నారు.ఈసందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.ఈ రోజు ఖమ్మం లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఎండ ఉన్నా కూడ సభకు వచ్చినందుకు ధన్యవాదాలు.నామ నాగేశ్వరరావు నాకు ఒక మాట చెప్పారు. ఆయన జిల్లా, మన రాష్ట్రం బాగుపడాలని కోరిక.పంజాబ్ కంటే ఎక్కువగా మనం ధాన్యం పండించాం. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయమని చెప్పింది, తెలంగాణ క్యాబినెట్ మొత్తం వెళ్లి ఢిల్లీ లో ధర్నా చేశాం.నాడు ఒక్క బీజేపీ ఎంపీ కానీ, కాంగ్రెస్ ఎంపీ కానీ ఒక్కరు నోరు తెరవలేదు.బీజేపీ నుండి తెలంగాణ రాష్ట్రంలో ఒక కేంద్రమంత్రి ఉన్నదుజ్ ముగ్గురు ఎంపీ లు ఉన్నారు తెలంగాణ రాష్ట్రం గురించి మాత్రం మాట్లాడరు.సీఎం రేవంత్ రెడ్డి వంటి దద్దమ్మలు మనకు ఎందుకు. ఖమ్మం జిల్లా ఇబ్బందులు శాశ్వతంగా పూర్తి కావాలని దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మాణం చేశాం.నేను సీఎం గా ఉన్న సమయంలో నరేంద్ర మోడీ ఇటువంటి ప్రతి పాదన తెచ్చాడు, మా రాష్ట్రం కు చెందిన నీటిని ముట్టుకునే సమస్య లేదని తెగేసి చెప్పా.కేంద్రంలో బీజేపీ 400 సీట్లు, 370 సీట్లు గోవిందా, 200 సీట్లు కూడా దాటని పరిస్థితి.తెలంగాణ రాష్ట్రంలో మనం 12 సీట్లు గెలవబోతున్నాం. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుంది మనం ఎంపీ గా నామను గెలిపిస్తే నామా నాగేశ్వరరావు కేంద్ర మంత్రి అవుతారు.బీఆర్ఎస్ అయితేనే పేగులు తెగే వరకు పోరాటం చేస్తుంది.నేను ఆమరణ దీక్షకు పూనుకుంటే నన్ను ఖమ్మం తీసుకుని వచ్చారు.అప్పుడు న్యూడెమోక్రసి, విద్యార్థి సంఘాలు నాకు బ్రహ్మరథం పట్టారు.రైతులకు 24 గంటలు కరెంట్ కల్పించాం, రైతు పండించిన పంటను కొనుగోలు చేశాం.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు.ఎన్టీఆర్ వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో సంక్షేమ పాలన వచ్చింది.అనేక మంచి కార్యక్రమాలు నిజమైన సంక్షేమం కాంగ్రెస్ చేయలేదు, ఎన్టీఆర్ సమయంలో జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్టీఆర్ నీ మించి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాం.రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి పథకం పెట్టుకున్నాం, సిఎం కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇస్తా అన్నారు.ఇప్పుడు అడిగితే చెప్పుతో కొడతా అంటున్నారు, ఆయనకు నేను చెప్పేది ఒకటే ప్రజలతో పెట్టుకుంటే నాశనం అవుతారు.బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు కరెంట్ పోలేదు,కాంగ్రెస్ వచ్చాక నిత్యం కరెంట్ కోతలే.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాదు, ఆయన వట్టి విక్రమార్క..కాంగ్రెస్ ప్రభుత్వం ఒస్మానియా యూనివర్సిటీ కి నీళ్లు ఇచ్చే దిక్కు లేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం లో వరి కోతలు, కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలు.రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తానని ఇంతవరకు చేయలేదు.మాజీ మంత్రి హరీష్ రాజీనామా చేసిండు, నువ్వు అలా చేయగలవా రేవంత్ రెడ్డి. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని నేను ప్రశ్నిస్తే నిన్ను జైల్ లో వేస్తా, కళ్ళు గుడ్లు పీకుతా అని బెదిరిస్తున్నారు.జైల్ లో వేస్తా అంటే భయపడే వ్యక్తి కాదు కేసీఆర్. కాంగ్రెస్ నాయకులు వాళ్ళు వాళ్ళే కొట్టుకుంటున్నారు, బీజేపీ వాళ్లు పార్లమెంట్ ఎన్నికల తెల్లారే ప్రభుత్వం ఫాం చేస్తామని స్టేట్ మెంట్ కు ఇస్తున్నారు.నాగార్జున సాగర్ లో 432 అడుగుల నీరు ఉన్న పంటలకు నీరు అందించలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది.నేలకొండపల్లి మండలంలో పంటలు ఎండిపోయాయి అని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బాధపడుతున్నారు.రైతులకు రైతు బంధు రాలేదు సంక్షేమ పథకాల అమలు కోసం పోరాడదాం.రైతు బంధు మేము బుర్ర లేకుండా పెట్టలేదు, ప్రపంచ వ్యాప్తంగా సబ్సిడీ లేకుండా ఎటువంటి కార్యక్రమం జరగలేదు అందుకే రైతు బంధు పథకం పెట్టాం.కాంగ్రెస్ ప్రభుత్వం అంటుంది 5 ఎకరాలు ఉన్నవారికే రైతు బంధు ఇస్తాం అంటున్నారు, 6 ఎకరాలు ఉన్నవారు కోటీశ్వరులు.ఖమ్మం నగరంలో మూడు రోజులకు ఒకసారి మంచి నిరు వస్తుంది, మన పాలనలో నిత్యం నిల్లు ఇచ్చాం.ఇద్దరు మంత్రులు ఉన్న రైతుల పంటలకు నీళ్ళు ఎందుకు ఇవ్వలేదు, రైతులు పాలేరు జలాశయానికి వచ్చి బద్దలు కొడతా అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు ఒక్కో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశాం.పెద్ద స్థాయిలోకి వెళ్ళే అవకాశం నామా నాగేశ్వరావుకు ఉంది ఆయన కు ఓట్ వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కామెంట్స్..ఖమ్మం జిల్లాలో కని విని ఎరుగని రీతిలో రోడ్ షో జరిగింది.ఎతలా ఏ సభలకు కూడా ఇంతలా జనాలు రాలేదు.ఎన్టీఆర్ ఆశీస్సులతో నన్ను ఎంపీ గా ఎన్నుకున్నారు.అలానే కేసీఆర్ నన్ను ఆదరించి ఎంపీ అభ్యర్థిగా పోటీ చెపించారు.నేను గెలిచిన తర్వాత నీళ్ళ, నిధులు నియామకాల కోసం పార్లమెంట్ లో కొట్లాడను.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసింది.మెడికల్ కళాశాలల మంజూరు, నవోదయ స్కూల్ ల కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేయలేదు.మన నాయకుడు కేసీఆర్ రైతుల పక్షపాతి ఆయన రైతులకు 24 గంటల కరెంటు, నీళ్ళు అందించి రైతులకు అండగా నిలిచారు.తెలంగాణ గొంతుక పార్లమెంట్ లో వినిపించాలి అంటే మీ బిడ్డను ఆశీర్వదించి మరొకసారి గెలిపించి పార్లమెంట్ కు పంపించాలి.బీఆర్ఎస్ ఎంపి లు మాత్రమే తెలంగాణ రాష్ట్రం గురించి పార్లమెంట్ లో మాట్లాడతారుగత ఎన్నికల్లో బీజేపీ 4, కాంగ్రెస్ 3 గెలుపొందారు కానీ ఏ రోజు పార్లమెంట్ లో తెలంగాణ గురించి మాట్లాడలేదు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నేను నోరు తెరిచి తెలంగాణ రైతు సమస్యల గురించి మాట్లాడాలని కానీ వారు మాత్రం దాన్ని అంగీకరించలేదు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

# కాంగ్రెస్‌లో ముస్లిం మైనార్టీ నాయకులకు అవమానం

**– మైనార్టీలు అంటే చిన్న చూపు ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర**

**– పార్టీలు మారిన నాయకులకు అందలం**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనారిటీ నాయకులకు గుర్తింపు లభించడం లేదని, పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా ఉన్న నాయకులను విస్మరించారని ముస్లిం నేతలు గుర్రుగా ఉన్నారు. ఈ నెల 27 రాత్రి పొంగులేటి క్యాంపు ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి జిల్లా మైనార్టీ నాయకులకు ఆహ్వానం లేదు. వేదిక పై ఇటీవలే పార్టీ మారిన అందరిని ఆహ్వానించారు. వేదికపై మైనార్టీ నాయకులకు చోటు దక్కలేదన్నారు. జిల్లాలో గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా అనేక కేసులో అనేక ఇబ్బందులు అనేక అవమానాలు ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులకు, జిల్లా నాయకులకు ఈ సన్నాహక సమావేశానికి పిలుపురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చివరినిమిషంలో వేదికపైకి పిలిచే పేర్లలో కూడా పేర్లు చేర్చలేవు. ఇదే విచిత్రంగా ఉందని, దిక్కు లేక ఎలాగో తాము కాంగ్రెస్‌కె ఓట్లు వేస్తామని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పక్షాన నిలబడి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.మైనార్టీలకు జరిగిన అవమానంపై రాష్ట్రా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులందరూ సమావేశం నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. గౌరవానికి బదులుగా అవమానాలు జరుగుతున్నాయి ఇది తగదు ఇట్టి విషయాలన్నీ రాష్ట్ర అధిష్టానానికి, జిల్లా అధిష్టానాని దృష్టికి తీసుకొని వెళ్తాం. పిలుపు ఉన్న లేకున్నా గౌరవం ఉన్నా లేకున్నా గుర్తించిన గుర్తించకపోయినా ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేటటువంటి ఎన్నికలు కాబట్టి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం మా ధర్మం అని వారి గెలుపుకు నిరంతరం రేయింబవళ్ళు కష్టపడి గెలిపించుకు తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత జిల్లా మొత్తం పిలుపునిచ్చి బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆ సభలో నిర్ణయాలను తెలియపరుస్తామని తెలియజేయడం జరిగింది. అప్పటివరకు ఎవరు అధైర్య పడకండి ఎన్ని అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తే ఎదుర్కొని నిలబడి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై అభ్యర్థుల గెలుపుకై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, ఉపాధ్యక్షులు ఎండి.కరీమ్ పాషా, సెక్రటరీ గౌస్ పాషా, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు గౌసుద్దీన్, ఆర్గనైజ్ సెక్రటరీ దస్తగిరి, టౌన్ అధ్యక్షులు జానీపాషా, ఉపాధ్యక్షులు ఎండి.అక్బర్, బాయ్, జనరల్ సెక్రటరీ ఖమర్, సెక్రటరీ అహ్మద్, పాల్వంచ మైనార్టీ ప్రెసెంట్ సత్తర్, అమీర్‌భాయ్, ఫైజుద్దీన్, యూత్ మైనార్టీ టౌన్ అధ్యక్షులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య విద్యార్థికి తీవ్ర గాయం

**తలకు బలమైన గాయం కావడంతో స్పృహ కోల్పోయిన విద్యార్థి.**

**అత్యవసర వైద్య సేవల నిమిత్తం పట్టణానికి తరలింపు.**



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – నేటి నుండి ఆనందంగా ఇంటికి వెళ్లి గడుపుదాం అనుకుంటున్న విద్యార్థికి ఆ ఆనందం ఎంతో సేపు లేకుండా పోయింది. ఇంటికి వెళ్లడానికి బట్టలన్నీ సదురుకోవడానికి తాను దండంపై ఆరేసిన బట్టలను సంతోషంతో పరుగున వెళ్లి తెచ్చుకుందామనుకున్నా విద్యార్థి అక్కడే కిందకు కట్టిన దండానికి తగిలి బలంగా కింద పడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మామ కన్ను ఏకలవ్య పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పాయం గుణశేఖర్ సాయంత్రం సమయంలో నేటి నుండి సెలవులు కావడంతో ఉతికి ఆరేసిన బట్టలు తీసుకునే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తలకు బలమైన గాయం తో పాటు వాంతులు కావడంతో పాఠశాల యాజమాన్యం గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తం 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కూలీలైన్‌లో 250 కెవి ట్రాన్స్‌ఫార్మన్ ఏర్పాటు చేయాలి

**– 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రెడ్డి**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటీ పరిధిలోని 23 వ, వార్డు కూలి లైన్‌లో సురక్ష హాస్పిటల్ లైన్ లో ఉన్న 100 కేవీ ట్రాన్ఫార్మర్ మార్చి 250 కె.వి ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసి కరెంటులో వోల్టేజీ సమస్య తలెత్తకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం విద్యుత్‌శాఖ ఏఈకి, అధికారులకు వార్డు పెద్దలతో సంతకాల సేకరణ చేసిన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం అదేవిధంగా డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ లైన్ లో వెనుక భాగంలో ఉన్న కుప్పాల మల్లమ్మ బజార్లో సింగిల్ ఫేస్ కరెంటును త్రీ ఫేస్ కు కన్వర్షన్ చేయాలని, అలాగే సూర్యోదయ స్కూల్ ముందు ఉన్న కుమ్మరివాడ, ముస్లిం మైనార్టీల బజార్లో ఉన్నటువంటి సింగిల్ పేసును త్రీ ఫేసుకు కన్వర్షన్ చేసి వార్డులో కరెంటు సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించాలని అట్లాగే వార్డులో డ్యామేజ్ కరెంటు పోల్స్ ను తక్షణం తొలగించాలని, అదేవిధంగా మునిసిపాలిటీ నుంచి మంజూరైన 15 కరెంటు పోల్స్ ను నిర్మించి 23 వ వార్డు ప్రజలకు కరెంటు సమస్యలు లేకుండా నిరంతరం కరెంటు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన ఏఈ నర్మదా, సబ్ ఇంజనీర్ ధర్మరాజులు మాట్లాడుతూ తక్షణం ఎస్టిమేషన్ చేపించి 250కెవి ట్రాన్ఫార్మర్‌తో పాటుగా త్రీఫేస్ కరెంటు కూడా ఏర్పాటు చేసి కరెంటు సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ హేమంత్‌కుమార్, ఎల్ఐ లక్ష్మీనారాయణ, జెఎల్ఎం సుధీర్, వార్డు పెద్దలు జూలూరు శ్రీనివాస్, ప్రకాష్, రాజ కొమరయ్య, సత్యనారాయణ, శ్రీకాంత్, జహంగీర్, ముస్తఫా, కృష్ణ మచ్చం, సదానందం, నరేష్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేయండి

**– దిండిగల రాజేందర్, మైనార్టీ జిల్లా నాయకులు మునీర్**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – భారత రాష్ట్ర సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు మంగళవారం సాయంత్రం 6 గంటలకు కొత్తగూడెంలో జరగనున్నమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగల రాజేందర్, ముస్లింమైనార్టీ జిల్లా నాయకులు మునీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మే 13 తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనుకుడిలా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే శ్రీరామ రక్షా అని, ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని వదులుకోవద్దని, వారి నాయకత్వంలోనే తెలంగాణలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్న సంగతి గుర్తు చేసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, సోషల్ మీడియా విభాగం నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# బహిరంగ సభకు భారీగా తరలివలిన బిజెపి నేతలు

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం పట్టణంలో బిజెపి పార్టీ నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభకు చంద్రుగొండ మండలం నుంచి బిజెపి నాయకులు భారీగా తరలివెళ్లారు. సోమవారం బిజెపిపార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలతో కార్లు, వ్యాన్లు, ఆటోల్లో, భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య మాట్లాడుతూ... ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభకు మండలం నుంచి కనివిని ఎరుగని రీతిలో ప్రజలు తరలి వచ్చారన్నారు. ఈసారి ఉద్యమాల పురిటిగడ్డ ఖమ్మం ఖిల్లా పై కాషాయం జండా ఎగరటం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతి రావు, రాష్ట్ర నాయకులు భూక్యా కుమార్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి జంగా సత్యనారాయణ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు భూక్యా రాంపండు, జిల్లా నాయకులు మరకాల రవీంద్ర రెడ్డి , మోహన్ నాయక్, రాయల చంద్రరావు, చిన్నం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణాధ్యాపకులకు గౌరవ వేతనం



– అందజేసిన జిఎం పర్సనల్ కె. బసవయ్య.

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వివిధ సింగరేణి కాలనీల సేవా సెంటర్ లలో నిర్వహిస్తున్న వృత్తి విద్యాకోర్స్‌ల శిక్షణాధ్యాపకులకు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య గౌరవ వేతన చెక్కులను అందజేశారు. సోమవారం సింగరేణి ప్రధానకార్యాలయంలో జిఎం తన ఆఫీస్ ఛాంబర్‌లో కార్పొరేట్ ఏరియా పరిధిలోని బాబుక్యాంప్, ఫ్యూన్ బస్తి, గాజులరాజంబస్తి, హనుమాన్ బస్తి, గౌతమ్ నగర్, పాత కొత్తగూడెంలోని మహిళలకు మగ్గం, టైలరింగ్, బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లీష్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ ఇచ్చిన సుజాత, స్వాతి, మాధవి స్వర్ణలత, ఎండి యాకుబీ, దార కవిత, రుబీన బేగమ్, పారిజాతకి గౌరవ వేతన చెక్కులను అందజేశారు. అనంతరం 2019–20, 2020–21, 2022–23 సంవత్సరాలలో సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ తీసుకుని పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ–హైదరాబాద్" వారిచే జారీచేసిన సర్టిఫికెట్ల ను కూడా అంధించారు. అనంతరం 10 సంవత్సరాల సుధీర్ఘముగా జనరల్ మేనేజర్‌గా పదవీ భాధ్యతలు నిర్వహిస్తూ ఈ నెల 30 న పదవీ విరమణ పొందుతున్న జిఎం కే.బసవయ్యని సేవా సభ్యులు శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపికతో ఘనముగా సత్కరించారు. ఈ సందర్భంగా కే.బసవయ్య సింగరేణి సేవాసమితి ద్వారా సేవా సభ్యులకు ఎన్నో వృత్తి విద్యా కోర్సులను నేర్చుకోవటం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌బజార్ ఎండి పి.సామ్యూల్ సుధాకర్, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సేవ సెక్రటరీ మునీల, శిక్షణాధ్యాపకులు పాల్గొన్నారు.

# పాల్వంచ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం







**–కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి**

రోడ్ షో మీటింగ్లో డిప్యూటీ సీఎం బట్టి, వెల్లడి.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డిని హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ బట్టి విక్రమార్క ప్రజలకు పిలుపు ఇచ్చారు. సోమవారం జరిగిన రోడ్ షో కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో భట్టి విక్రమార్క ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అభ్యర్థి రఘురాంరెడ్డి ప్రసంగించారు. పాల్వంచ పట్టణం కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పాలనలో మరింత అభివృద్ధి చెందుతుందని కొత్త ఉద్యోగాలకు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలలో ఐదింటిని నెరవేర్చామని ఆగస్టు 15 లోపే ఆరవ హామీను కూడా నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కేంద్రంలో కులం మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు తెస్తూ కులమతాలను రాజకీయానికి వాడుకునే దౌర్భాగ్య పరిస్థితులు ఈనాడు భారతదేశంలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. రాముడు బీజేపీ సొత్తు కాదని భారత దేశ ప్రజలందరూ రామున్ని పూజిస్తారని రాముని రాజకీయాలకు వాడుకోవటం వారి దౌర్భాగ్యం అని అన్నారు. ఖమ్మం జిల్లాలోనూ మరీ పాల్వంచ కొత్తగూడెం పట్టణంలో చైతన్యవంతులైన ఓటర్లు వారి ఆటలు సాగనివ్వరని అన్నారు. మరోవైపు ఇటీవల ఘోరంగా ఓడిపోయిన టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అధోగాది పాలు చేసి కోట్ల రూపాయల అవినీతితో ప్రాజెక్టును నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల బాటలో నెట్టిన ఆయన మరోవైపు తనకు ఓట్లు వేయాలని మరోసారి ప్రజల్ని నమ్మించడానికి ప్రజల్లోకి వస్తున్నాడని అన్నారు. ఇలాంటి వ్యక్తుల్ని చైతన్యవంతమైనటువంటి ఓటర్లు ఘోరంగా ఓడించాలని దేశ సమైక్యత కోసం కట్టుబడి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ , ఇండియా కూటమి అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, డిసిసిబి డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కోనేరు సత్యనారాయణ, స్థానిక నాయకులు నూకల రంగారావు, న్యాయవాది గంగాధర్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్ పర్యటన

**– టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, రీజినల్ సెక్రెటరీ కూసాన**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – మ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపే ధ్యేయంగా ఈ నెల 30 జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు భారీ రోడ్‌షోను జయప్రదం చేయాలని టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, రీజినల్ సెక్రెటరీ కూసాన వీరభద్రం పిలుపునిచ్చారు. ామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో టీబీజీకేస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్‌సెంటర్, సూపర్ బజార్ సెంటర్‌లలో కెసిఆర్ రోడ్‌షో నిర్వహించనున్నారని టిబిజికెఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎస్.శ్రీనివాసరావు, ఆంజనేయులు, విజయ్, గణేష్, వెంకటేష్, సూరజ్, తిరుపతి, వెంకటేశ్వర్లు, అశోక్, పూర్ణచందర్ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**– చుంచుపల్లి సిఐ**

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి బి.రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్‌పి ఎస్ కే.అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ బైపాస్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి సిఐ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి పోలీసు కవాతును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ మధ్యం,నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపడు సిఐ ఇంద్రసేన రెడ్డి, చుంచుపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్, లక్ష్మి దేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్ఐ జుబేధా, చంద్రుగొండ ఎస్ఐ రవి, జూలూరుపడు ఎస్ఐ జీవన్ కుమార్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# గౌతంపూర్‌లోని కమ్యూనిటీహాల్‌ను సందర్శించిన రజాక్





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతమ్‌పూర్ కమ్యూనిటీహాల్‌లో ఒక శుభకార్యం నిమిత్తం ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, గౌతమ్‌పూర్‌లోని కమ్యూనిటీ హాల్‌ను సోమవారం సందర్శించారు. గత 8 నెలల క్రితం (రెన్యూవేషన్) పనుల్లో భాగంగా ఏసికి సంబంధించిన వైరింగ్ పనులన్నీ పూర్తి చేయడం జరిగింది. ఏ.సీలు, మాత్రం ఏర్పాటు చేయలేదు, ప్రతిరోజు కమ్యూనిటీహాల్‌లో శుభకార్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఎండలు బాగా తీవ్రస్థాయిలో ఉండడంతో శుభకార్యాలకు వచ్చిన ఉద్యోగుల కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. సూర్య రష్మి ప్రతాపానికి తట్టుకోలేక బయటికి వచ్చి చెట్లకింద సేద తీర్చుకోవాల్సి వస్తుంది, చల్లటి పానీయాలు తాగుతూ ఇబ్బందులకు గురవుతున్నారని, శుభకార్యాలకు వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులకు ఇబ్బంది కలగకుండా పెళ్లిళ్లు, రిసెప్షన్లకు ఇబ్బంది కలగకుండా ఆహ్లాదకరంగా ఉండేటట్లు,ఏ.సీ సౌకర్యం త్వరగా ఏర్పాటు చేయాలని, గతంలో ఏరియా జిఎంను కూడా కలిసి మాట్లాడడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామన్నారని ఈ సందర్భంగా రజాక్ తెలిపారు.

# మే 3న జరిగే ఎస్ఎఫ్ఐ మోడల్ ఎప్‌సెట్, నీట్ పరీక్షలను జయప్రదం చేయండి.

**– ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు బొంతు రాంబాబు**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ మే 3న నిర్వహించే జిల్లాస్థాయి మోడల్ ఎప్ సెట్, నీట్ పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, జెఎన్యూ పూర్వ విద్యార్థి బొంతు రాంబాబు కోరారు. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి భవన్‌లో బొంతు రాంబాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లిక్కి బాలరాజులు, ప్రస్తుత నాయకులతో గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, కార్పొరేట్ స్థాయి కోచింగ్ తీసుకోలేని పేద గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఎప్ సెట్ మరియు నీట్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, మానసికంగా విద్యార్థులను దృఢంగా తయారుచేసేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుందనీ, ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో అత్యంత నిష్ణాతులైన అధ్యాపకులచే రూపొందించబడిన ప్రశ్నాపత్రంతో ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ పద్ధతి నిర్వహించే పరీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ పరీక్షకు రాష్ట్ర స్థాయిలో మాజీ గౌరవ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సలహాదారులుగా ఉన్నారనీ, మే 3న కెఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఎప్‌సెట్, మధ్యాహ్నం 2 గంటల నుండి 5.20 నిమిషాల వరకు నీట్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థి రూ.100 లు ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9492930835, 9014304293, 9912705719, 6301647631
నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జమ్మి అశోక్, జునుమాల వంశీ, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ అవార్డును అందుకు రవినాయక్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన బానోత్ రవినాయక్ గత 25 యేళ్ళు ఎన్నో స్టేజిలపై సిని, జానపద పాటలు పాడినందుకు ఆయన ప్రతిభను గుర్తించి హైద్రాబాద్‌లోని త్యాగరాయగానసభలో అవార్డుల ప్రధానోత్సవంలో డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఈ నెల హైద్రాబాద్‌లో తెలంగాణ తెలుగు సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ వారు త్యాగరాయ గాన సభలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవంలో చైర్మన్ శంకర్, విఐపిలతో కలిసి డాక్టరేట్‌ను అందచేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ డాక్టరేట్ అనేది తన కల అని తన కల సహకారం కోసం ఎన్నో కష్టాలు పడ్డానని ఇప్పుడు తన కల తీరిందని తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు, గ్రామప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఎన్నికల ప్రచారంలో బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డా

**– తనిఖీలు నిర్వహించిన ఫ్లైయింగ్ స్వాడ్ అధికారి రాకేష్**






కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెంలో బిజెపి సమావేశానికి వచ్చిన బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు బిజెపి నడ్డా కాన్వాయ్, హెలికాప్టర్‌ను ఎన్నికల తనికీలలో భాగంగా ఎన్నికల ఫ్లైయింగ్ స్వాడ్ అధికారి పి.రాకేష్ నేతృత్వంలో ఫ్లైయింగ్ స్వాడ్ బృధం క్షుణ్ణంగా తనికీలు నిర్వహించారు. ఇట్టి తనికీలలో ఎన్నికల నియమావళిని ఉల్లంగించే వస్తువులు ఏవి లభ్యం కాలేదు అని తెలిపారు.ద

# ఇల్లందులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**– పాల్గొన్న సబ్ డివిజన్ పోలీస్ అధికారులు**

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ ఇల్లందు పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలోని అధికారులు సోమవారం పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. స్థానిక గోవింద్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, జగదంబసెంటర్ మీదుగా సింగరేణి హై స్కూల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి చంద్రబాను మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు స్వచ్ఛందంగా, ఇలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ రోడ్డు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ టి.కరుణాకర్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వితంతువుపై లైంగిక దాడికి యత్నం

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – వితంతువుపై ఓ వ్యక్తి అత్యాచారానికి యత్నించిన సంఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామానికి చెందిన, 45 ఏళ్ల వితంతు మహిళ తన కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈ నెల 23న రాత్రి అదే గ్రామానికి చెందిన 56 ఏళ్ల వ్యక్తి ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న ఆమెపై లైంగికదాడికి యత్నించాడు. దీంతో ఆమె ప్రతిఘటించి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి దేహశుద్ధి చేయడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై శనివారం గ్రామంలో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై బోడు ఎస్ఐ శ్రీకాంత్‌ను వివరణ కోరగా.. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

– 8 నెలల క్రితం వృద్ధురాలిపై లైంగిక దాడి..

అదే గ్రామంలో 8 నెలల క్రితం 80 ఏళ్ల వృద్ధు రాలిపై లైంగిక దాడి జరిగింది. ఆమె భర్త మృతి చెం దడంతో వృద్ధురాలు ఒక్కతే ఇంట్లో ఉంటోంది. ఇది గమనించిన కామాంధుడు రాత్రి వేళ ఇంట్లోకి జొరబడి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత డబ్బుల కోసం ఇంట్లో సామాన్లను చిందర వందరగా పడేశాడు. మరుసటి రోజు స్థానికుల ద్వారా కుటుంబసభ్యులు విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు అప్పటి నుంచి కామాంధుడి కోసం గాలిస్తున్నారు. కాగా వితంతువుపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తే వృద్ధరాలిపై అఘాయిత్యం చేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.